మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :133 | ఆదివారం 13 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-







## కేటీఆర్‌కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి..

### డీకే అరుణ సవాల్

కేటీఆర్‌పై ఎంపీ డీకే అరుణ ఫైర్..

కేటీఆర్ కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి..

ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా..?



2 లో

## నేతల భూతులు వినలేక..

### గత ఎన్నికల్లో ఓట్లు వేసి ఓడించారు..



2 లో

● గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. ● వారు ఎవరో మీకే తెలుసన్న వెంకయ్య నాయుడు.. ● ప్రజల అందరూ ఆ నేతల భూతులు వినలేక పోలింగ్ భూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు..

## ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల..

- బాలికలదే పై చేయి.. కృష్ణా జిల్లా ఫస్ట్.. అల్లూరి, చిత్తూరు జిల్లాలు లాస్ట్..
- ఇంటర్ ఫస్టియర్‌లో 70 శాతం ఉత్తీర్ణత..
- ఇంటర్ సెకండియర్‌లో 83 శాతం ఉత్తీర్ణత..



2 లో

## అత్యధిక ద్రవ్యోల్బణం నుండి అత్యల్ప స్థాయికి..

### ప్రజల ప్రభుత్వం ప్రగతి ఇది



2 లో

- ఒకే రాష్ట్రం - రెండు కాలాల వ్యత్యాసం: అధిక ద్రవ్యోల్బణం నుండి ఉపశమన దిశగా
- ఉచిత ప్రయాణం నుండి ఆరోగ్య బీమా వరకూ - ప్రజల పక్షాన మారిన పాలన
- "ఇది ప్రజల ప్రభుత్వం" - సీఎం రేవంత్ స్వయంగా ప్రకటించిన మార్పు చిహ్నాలు

తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం "ప్రజల ప్రభుత్వ" విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి.

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం :** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది.

## మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ..

### సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు



సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్ గ్రామంలో వడగండ్ల వానతో దెబ్బతిన్న పంట పొలాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట్ చిన్నకోడూరు మండలంలో రుణమాఫీ జరిగిన రైతులు 5,300 మంది ఉంటే.. ఇంకా 7,352 మందికి రుణమాఫీ జరగలేదన్నారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నా.. రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా చెల్లిస్తామని బడ్జెట్లో నిధులు కూడా కేటాయించి మొండి చేయి చూపించిందని.. ప్రభుత్వం నిజంగా పంటల బీమా చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని విమర్శించారు.

2 లో

## కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? : హరీశ్‌రావు

కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీజీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా ? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**ఐసీఐసీఐ ప్రకటన ఇదీ..**

'మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి(టీఎస్ఐఐసీ) ఎటువంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీఎస్ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజి చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చుకున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీఎస్ఐఐసీకి అకౌంటు బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.'

2 లో

## అభివృద్ధిని అడ్డుకోవాలన్నదే బీఆర్ఎస్ కుట్ర..

### కంచ గచ్చిబౌలి వివాదంపై శ్రీధర్ బాబు కామెంట్స్



2 లో

అభివృద్ధిని అడ్డుకోవాలన్నదే ప్రతిపక్షాల కుట్ర అని, సుప్రీకోర్టు చెప్పినప్పటికీ దుష్ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదం పై గాంధీభవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. విపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## వక్ఫ్ చట్టాన్ని బెంగాల్ లో అమలు చేయం

### మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్ లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. మతం పేరుతో హింసను ప్రేరేపించకుండా శాంతి ఉండాలని ఆందోళనకు కారులకు సూచించారు. చట్టాన్ని తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం కాబట్టి.. కేంద్రాన్ని ప్రశ్నించాలన్నారు.



2 లో



తమిళనాడు రాష్ట్రం వర్సెస్ తమిళనాడు గవర్నర్ కేసులో సుప్రీంకోర్టు శనివారం సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఈ మైలురాయి తీర్పులో రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులను మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. రాజ్యాంగం లోని ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి చర్యలకు కూడా సుప్రీంకోర్టు కాల పరిమితిని నిర్ణయించింది. రిజర్వ్ చేసిన బిల్లులపై 3 నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గవర్నర్కున్న పద్ధతులే రాష్ట్రపతికీ వర్తిస్తాయని ధర్మసనం తెలిపింది. ఇలాంటి తీర్పు ఇప్పటిదాకా లేదని, ఇదే తొలిసారి అని పరిశీలకులు అంటున్నారు.

## 3 నెలలే గడువు..

### రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్ లైన్ విధిస్తూ సంచలన తీర్పు


- రాష్ట్రపతికీ కాలపరిమితి విధించిన సుప్రీంకోర్టు
- తమిళనాడు కేసులో సంచలనాత్మక తీర్పు
- గవర్నర్కున్న పద్ధతులే రాష్ట్రపతికి కూడా వర్తిస్తాయి.
- సుప్రీంకోర్టులో గవర్నర్ వర్సెస్ ప్రభుత్వం తరపున వాదనలు
- గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సిందే
- నిష్క్రియాపరత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రాలు కోర్టులను ఆశ్రయించవచ్చు.
- ఇలాంటి తీర్పు.. ఇదే తొలిసారి అంటున్న పరిశీలకులు

2 లో



## నేటిమాట

"ఒక్కసారి ఓడిపోవడమే కాదు, ఎన్నిసార్లు లేచి నిలబడతావో అది అసలైన విజయం."



-పి.వి.సింధు

## అప్పుల ఊబిలో తెలంగాణ

### - సీపీఐ ఎమ్మెల్యే కూనేంనేని



2 లో

తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్రం అప్పుల నుంచి కోలుకోవాలంటే కేంద్ర సాయం అవసరం అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయట పడేలా చేయాడానికి బీఆర్ఎస్ పార్టీ సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే వక్ఫ్ బోర్డు కోసం చట్టం చేయాల్సిన అవసరం లేదని అన్నారు.

## పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ..

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2 లో

## తెలంగాణకు భూకంప ప్రమాదం లేదు

## 3 నెలలే గడువు.. రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్ లైన్ విధిస్తూ సంచలన తీర్పు

రాష్ట్రపతి పరిశీలన కోసం ఆయా రాష్ట్రాల గవర్నర్లు పంపించే బిల్లు అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గవర్నర్లు పంపించే బిల్లులపై మూడు నెలలలోగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రపతి నిర్ణయానికి గడువు నిర్దేశిస్తూ సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. తమిళనాడు స్టేట్ వర్సెస్ తమిళనాడు గవర్నర్ కేసులో జస్టిస్ జె.బి పార్డీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ తో కూడిన ధర్మాసనం సుధీర్ఘ విచారణ చేసి ఈ సూచన వెలువరించింది. అయితే బిల్లులపై ఆమోదం తెలపడానికి రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాలవ్యవధిని నిర్ణయించడం ఇదే తొలిసారి.

తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్ రవి తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఏప్రిల్ 8వ తేదీన తీర్పు చెప్పింది. ఈ తీర్పుకు సంబంధించి 415 పేజీల తీర్పు కాపీలను తాజాగా సుప్రీంకోర్టు వెబ్ సైట్ లో అప్ లోడ్ చేశారు. ఈ తీర్పులో గవర్నర్లు పంపించే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయానికి కేవలం మూడు నెలలు మాత్రమే గడువు ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. బిల్లులపై నిర్ణయం తీసుకోవడం ఆలస్యం అయితే అందుకు గల కారణాలను రాష్ట్రాలకు తెలిపాలని, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆ సందేహాలను వీలైనంత త్వరగా నివృత్తం చేయాలని సూచించింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే అందుకు గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని, ఒక వేళ మంత్రి మండలి సలహా లేకుండా గవర్నర్ బిల్లు ఆమోదాన్ని నిలిపి ఉంచాలని భావిస్తే మూడు నెలల్లోగా అలాంటి బిల్లును శాసనసభకు తిరిగి పంపించాలని ధనుర్మాసం ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొంది. గవర్నర్ ఈ కాల నిర్దేశాన్ని పాటించని పక్షంలో ఆయన చర్యపై కోర్టులు న్యాయసమీక్ష జరపవచ్చని వెల్లడించింది. మంత్రి మండలి సలహా సూచనల మేరకు పని చేయడం తప్ప గవర్నర్ కు ప్రత్యేకంగా విచక్షణాధికారాలేవి లేవని రాజ్యాంగంలోని 200వ అధికరణ ఇదే విషయాన్ని చెబుతోందని స్పష్టం చేసింది.

సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కొత్త రికార్డు నమోదు చేసింది. రాజ్యాంగ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిపై చేసింది. ఈ మేరకు తాజాగా ఆ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది.

## అప్పుల ఊబిలో తెలంగాణ - సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని

తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్రం అప్పుల నుంచి కోలుకోవాలంటే కేంద్ర సాయం అవసరం అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయట పడేలా చేయాడానికి బీఆర్ఎస్ పార్టీ సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే వక్ఫ్ బోర్డు కోసం చట్టం చేయాల్సిన అవసరం లేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వ ఓ మతాన్ని రెచ్చగొట్టి రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూమి వ్యవహారంలో ఉన్న ఆ బీజేపీ ఎంపీ ఎవరో కేటీఆర్ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే తమకు బీఆర్ఎస్ పార్టీ తో కలిసి పని చేసే ఆలోచన లేదని, కాంగ్రెస్ తోనే ఫ్రెండ్లీ పాలసీ కొనసాగిస్తామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పారు.

## నేతల భూతులు వినలేక.. గత ఎన్నికల్లో ఓట్లు వేసి ఓడించారు..

గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు.. తిరుపతిలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల భూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకుని పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో భూతులు తిట్టించి కొందరు రాక్షస ఆనందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది భూతులు మాట్లాడుతున్నారు.. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజల అందరూ ఆ నేతల భూతులు వినలేక.. పోలింగ్ భూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. భూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని సూచించారు వెంకయ్య నాయుడు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం%ా% చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీచేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్ కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు..

## చివరి క్షణంలో అవన్నీ వదులుకొని రాజకీయాల్లోకి వచ్చా.. కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

ంబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిన్నతనంలో తాను ఏనాడూ డాక్టర్ కావాలని అనుకోలేదని అన్నారు. డాక్టర్ కావాలని అనుకున్నానని.. మా అమ్మ కూడా నన్ను డాక్టర్‌గా చూడాలనుకుందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. తాను కూడా చదువులో ఏనాడూ నిర్లక్ష్యం



చేయలేదని.. కష్టపడి చదివానని.. బీ-ఫార్మసీలో సీటు కూడా వచ్చిందని అన్నారు. కర్ణాటక సెట్ రాస్తే అక్కడ ఎంబీబీఎస్ సీటు వచ్చింది. చివరి క్షణంలో ఎంబీబీఎస్ సీటు వదులుకొని డిగ్రీ చేశానని తెలిపారు.

ఆ తర్వాత ఫారెన్ వెళ్లాను. అక్కడ మంచి కంపెనీలో జాబ్ కూడా చేశారు. చివరకు అవన్నీ వదులుకొని ఉద్యమ సమయంలో రాజకీయాల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. అంతకుముందు కంచ గచ్చిబౌలి భూములపై మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. భూముల విక్రయంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ ఆర్థిక నేరానికి పాల్పడిందని ఆరోపించారు. అటవీ భూములను నాశనం చేస్తూ సుప్రీంకోర్టు తీర్పులను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కిందన్నారు. భారీ కుట్రపై కేంద్రప్రభుత్వంతోపాటు దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు

## అత్యధిక ద్రవ్యోల్బణం నుండి అత్యల్ప స్థాయికి.. ప్రజల ప్రభుత్వం ప్రగతి ఇది

మొదటి పేజీ తరువాయి

కేవలం 500కి LPG సిలిండర్ : గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది.
200 యూనిట్లు ఉచిత విద్యుత్ : ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది.
రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ కవరేజ్ : ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం.
రేషన్ కార్డు దారులకు చక్కటి బియ్యం పంపిణీ : ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు.
సీఎం రేవంత్ రెడ్డి ఈ ట్వీట్ చివర్లో, "ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!" అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని – అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

## వక్ఫ్ చట్టాన్ని బెంగాల్ లో అమలు చేయం

### మమతా బెనర్జీ

మొదటి పేజీ తరువాయి

ముర్షిదాబాద్ తో పాటు ఇతర జిల్లాల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్న క్రమంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ శనివారం మాట్లాడుతూ..రాష్ట్రంలో వక్ఫ్ చట్టాన్ని ప్రభుత్వం అనుమతించదు.. మతం పేరుతో ఎటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడవద్దు.. ప్రతి ఒక్కరి జీవితం విలువైనంది. రాజకీయ లబ్ధి కోసం అల్లర్లను ప్రేరేపించొద్దు. అల్లర్లను రెచ్చగొడుతూ సమాజానికి హాని చేస్తున్నారని ఎక్స్ లో పోస్ట్ చేశారు.
గుర్తుంచుకోండి చట్టాన్ని మేంతయారు చేయలేదు.. కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. మీకు సమాధానం చెప్పాల్సి కేంద్ర ప్రభుత్వం..ఈ విషయంపై మా వైఖరిని స్పష్టం చేశాం..ఈ చట్టానికి ఎట్టి పరిస్థితుల్లో మేం మద్దతు ఇవ్వం..చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయం.కాబట్టి అల్లర్లకు పాల్పడవద్దు అని మమతా బెనర్జీ పోస్ట్ లో రాశారు. అల్లర్లను ప్రేరేపించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మమతా బెనర్జీ హెచ్చరించారు.
కొత్త వక్ఫ్ చట్టంపై పశ్చిమబెంగాల్ లోని మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో హింస రేగిన విషయం తెలిసిందే. ఈ అల్లర్లలో పోలీసు వాహనాలతో సహా అనేక వెహికల్స్ కు ఆందోళనకారులు నిప్పంటించారు. భద్రతా దళాలపై రాళ్లు రువ్వాలి. రోడ్లనుమూసివేశారు. పశ్చిమ బెంగాల్లో అల్లర్లు ముదురుతుండటంతో మమతా బెనర్జీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## కేటీఆర్‌కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి..

### డీకే అరుణ సవాల్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది.. మాజీ మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీపై ఆరోపణలు గుప్పించారు.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూనే.. ఓ బీజేపీ ఎంపీకి కూడా లింక్ ఉందని కామెంట్ చేశారు.. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై ఫైర్ అయ్యారు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్ కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి కదా? అని సవాల్ చేశారు.. ఎవరి గురించి మాట్లాడాడో చెప్పకుండా.. ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా..? అని నిలదీశారు..

ఇక, సౌత్ పైన భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది.. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో విజయవంతంగా ఎనిమిది మంది ఎంపీలు గెలిచాం.. ఆంధ్రాలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారన్న డీకే అరుణ.. ఆంధ్రలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది.. తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందన్నారు.. ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ ఒక్కటే కాబట్టి.. తమిళనాడులో జరిగిన స్టాలిన్ సమావేశానికి వెళ్లారని విమర్శించారు.. తమిళనాడులో తండ్రీ కొడుకులే ఉండాలనుకుంటున్నారు కాబట్టి.. ఏదేదో కామెంట్ చేస్తున్నారు అంటూ మండిపడ్డారు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ..

## ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి.. ఇంటర్ ఫస్టియర్‌లో 70 శాతం ఉత్తీర్ణత.. సెకండియర్‌లో 83 శాతం ఉత్తీర్ణత సాధించారు విద్యార్థులు.. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైనందుకు ఆనందంగా ఉంది అన్నారు మంత్రి నారా లోకేష్. మొదటి సంవత్సరం విద్యార్థులకు 70 శాతం మరియు రెండో సంవత్సరం విద్యార్థులకు 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థలలో మెరుగుదల ప్రత్యేకంగా కనిపించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల లో రెండో సంవత్సరం ఉత్తీర్ణత శాతం 69 శాతంగా నమోదు కాగా, ఇది గత 10 ఏళ్లలో అత్యధికం. మొదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 47 శాతంగా ఉంది, ఇది గత పదేళ్లలో రెండవ అత్యధిక శాతం. ఈ విజయానికి విద్యార్థులు, జూనియర్ అధ్యాపకులు మరియు విద్యా పురోగతికి కృషి చేసిన ప్రతి ఒక్కరి కఠినమైన శ్రమే కారణంగా పేర్కొన్నారు..

ఇంటర్ రెగ్యులర్ ఫస్టియర్ పరీక్షలకు 4,87,295 మంది విద్యార్థులు, ఇంటర్ రెగ్యులర్ సెకండియర్ పరీక్షలకు 4,22,030 మంది విద్యార్థులు హాజరు కాగా.. మొత్తం రెగ్యులర్ విద్యార్థుల సంఖ్య 9,09,325గా ఉంది.. ఒకేషనల్ విద్యార్థులు ఫస్టియర్‌లో 38,553 మంది, సెకండియర్‌లో 33,289 మంది కలిపి మొత్తం 71,842 మంది విద్యార్థులు హాజరయ్యారు.. ఇక, ప్రైవేట్‌గా పరీక్షలు రాసిన విద్యార్థులు 35,935 మంది.. మొత్తంగా ఇంటర్ ఫస్టియర్‌లో 5,25,848 మంది, సెకండియర్‌లో 4,91,254 మంది విద్యార్థులు కలుపుకొని 10,17,102 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు అయ్యారు.. అయితే, రెగ్యులర్ ఇంటర్ 3,51,521 మంది అంటే 83 శాతం మంది.. ఫస్టియర్‌లో 3,42,979 మంది అంటే 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.. ఒకేషన్ ఫస్టియర్‌లో 77 శాతం, సెకండియర్‌లో 62 శాతం ఉత్తీర్ణులయ్యారు.. ఇక, రెగ్యులర్ ఇంటర్ సెకండియర్‌లో బాలుర ఉత్తీర్ణత శాతం 80 శాతంగా ఉంటే.. బాలికలు 86 శాతంతో పై చేయి సాధించారు.. ఇంటర్ ఫస్టియర్‌లోలో బాలురు 66 శాతం ఉత్తీర్ణులైతే.. బాలికలో 75 శాతంతో ముందు వరుసలో నిలిచారు.. ఒకేషన్ సెకండియర్‌లో బాలురు 67 శాతం, బాలికలు 84 శాతం.. ఫస్టియర్‌లో బాలురు 50 శాతం, బాలికలు 71 శాతం పాస్ అయ్యారు..

మరోవైపు ఇంటర్ ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలవగా.. గుంటూరు 91 శాతంలో రెండో స్థానంలో.. ఎన్టీఆర్ జిల్లా 89 శాతంతో మూడో స్థానంలో.. తూర్పు గోదావరి, నెల్లూరు, విశాఖపట్నం 87 శాతం ఉత్తీర్ణత సాధించగా.. 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి సీతారామ రాజు జిల్లా.. అనకాపల్లి చివరి స్థానంలో నిలిచాయి.. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలిస్తే.. వరుసగా 82 శాతం, 81 శాతం, 79 శాతంలో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా, విశాఖపట్నం నిలిచాయి.. ఇక, 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లా అట్టడుగు స్థానానికి పరిమితమైంది..

ఇక, వచ్చే నెల 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది.. మరోవైపు.. విద్యార్థులు నిరంతరం నేర్చుకోవాలి.. ఉత్తీర్ణత కాని వారు నిరాశ పడవద్దు.. రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ పరీక్షలు రాయాలని సూచించారు.. ప్రభుత్వ కాలేజీలలో మంచి ఫలితాలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్..

## అభివృద్ధిని అడ్డుకోవాలన్నదే బీఆర్ఎస్ కుట్ర..

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం హైదరాబాద్ లో జనసాంద్రత విపరీతంగా పెరిగడంతో ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించామని చెప్పారు. ప్రైవేట్ పరం కాబోతున్న 400 ఎకరాల భూమిని ప్రభుత్వం కాపాడిందని, కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివే అని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని స్పష్టతనిచ్చారు. సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? అంటూ.. విద్యార్థులను ప్రభావితం చేసిన ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. హైదరాబాద్ కు పెట్టబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఎలాంటి వివాదాలు లేవని, సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్లు జారీ ప్రక్రియ జరిగిందని తెలిపారు. అలాగే ఐసీఐసీఐ నుంచి తాము ఎలాంటి లోన్లు తీసుకోలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే నిధులు సేకరిస్తున్నామని, ప్రభుత్వం అతి తక్కువ వడ్డీకే నిధులు సేకరిస్తోందని తెలిపారు. దాదాపు 37 సంస్థలు బాండ్ల కొనుగోలు ద్వారా పెట్టుబడులు పెడుతున్నాయని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు దాదాపు 11 శాతం వడ్డీకి రుణాలు తీసుకున్నదని, గత ప్రభుత్వం కంటే తక్కువ వడ్డీకే రుణాలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతేగాక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని, ఈ రుణమాఫీ టీజీఐఐసీ ద్వారా నిధులు సేకరించి మాఫీ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు.

రైలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలా.. వద్దా.. అనేది బీఆర్ఎస్ నేతలు చెప్పాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం భూసేకరణ చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, భూసేకరణ నిబంధనల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం భూసేకరణ ఎన్నడూ చేయలేదా అని, ఫార్మా సిటీ కోసం వేల ఎకరాల భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం సేకరించలేదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తరిమికొట్టేందుకే మూసీ ప్రక్షాళన చేస్తుంటే పర్యావరణ రక్షణ ఏం వద్దు అని అడ్డుకోవాలని చూశారని, ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల విషయంలో పర్యావరణ పరిరక్షణ అని అడ్డుకోవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధిని అడ్డుకోవాలన్నదే ప్రతిపక్షాల లక్ష్యమని, ప్రజలను పక్కదారి పట్టించాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి వ్యాఖ్యానించారు.

## పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ

జనగామ జిల్లా కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. పల్లా రాజేశ్వర్ రెడ్డి నాపై ఆధారాలు లేని ఆరోపణలు చేసి ప్రజల్లో నా పలుకుబడి గుర్తింపును దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తుండు.. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలను, విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాను.. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేయాలి అంటున్నాడు.. ప్రస్తుతం ఈ విషయం కోర్టులో ఉంది, సుప్రీం కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటాను..

## మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ.. సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్ గ్రామంలో వడగండ్ల వానతో దెబ్బతిన్న పంట పొలాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట్ చిన్నకోడూరు మండలంలో రుణమాఫీ జరిగిన రైతులు 5,300 మంది ఉంటే.. ఇంకా 7,352 మందికి రుణమాఫీ జరగలేదన్నారు.

రుణమాఫీ విషయంలో ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నా.. రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా చెల్లిస్తామని బడ్జెట్లో నిధులు కూడా కేటాయించి మొండి చేయి చూపించిందని.. ప్రభుత్వం నిజంగా పంటల బీమా చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని విమర్శించారు.

ఆకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలని, వచ్చే వాన కాలంలో విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, 25 వేల ఇన్పుట్ సబ్సిడీ ఎకరానికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెట్లు నరికే రేవంత్ రెడ్డి.. చెట్లు నాటే వనజీవి రామయ్యకు సంతాపం తెలపడం అంటే హంతకుడే సంతాపం తెలిపినట్టుందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు పనుల వల్ల అధికారులు బలయ్యే పరిస్థితి ఏర్పడిందని.. ఉద్యోగాలు పోయి అధికారులు జైలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు.

## వనజీవి రామయ్య కన్నుమూత

కోటి మొక్కలు నాటి ప్రకృతి ప్రేమికుడుగా వనజీవి రామయ్య అందరికీ తెలిసిన వారే. పద్మశ్రీ అవార్డు గ్రహీత అయిన ఈయన తెలంగాణ వ్యక్తి. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి. కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య ఈరోజు తెల్లవారు ఝామున చనిపోయారు. ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ..పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. రామయ్య కోటికి పైగా మొక్కలు నాటి రికార్డ్ సృష్టించారు. వనజీవి రామయ్యకు 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీని ఇచ్చింది.

### మొక్కలు నాటడంపై అవగాహనా కార్యక్రమాలు..


చిన్నప్పటి నుండి 'చెట్లను పెంచండి' అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం నింపుతూ.. స్వయంగా కోటి మొక్కలు నాటుతూ పర్యావరణానికి విశేషమైన సేవ చేశారు రాయమ్మ. ఈయన అసలు పేరు దరిపల్లి రామయ్య. కానీ ఆయన ప్రకృతికి చేసిన సేవ కారణంగా వనజీవి అనే బిరుదు వచ్చింది. ప్రపంచం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య పర్యావరణంలో తీవ్ర మార్పులని రామయ్య అనేవారు. దీనికి పరిష్కారం మొక్కలను, చెట్లను పెంచడమే అని చెప్పేవారు. ప్రతీ ఒక్కరూ కొత్త మొక్కలు నాటితే పచ్చదనం పెంపొందించగలుగుతామని రామయ్య బలంగా విశ్వసించారు. తమ మొత్తం జీవితాన్ని పర్యావరణ పరిరక్షణకు అంకితం చేశారు. తెలంగాణలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు రామయ్య. ఈయన మొక్కలు నాటడం గురించి ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. రామయ్య మాటలు ఎంతో ప్రభావ వంతంగా ఉండేవి. అందుకే భారత ప్రభుత్వం 2017లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది

## తెలంగాణకు భూకంప ప్రమాదం లేదు

తెలంగాణలో భూకంపం వచ్చే ప్రమాదం ఉందంటూ వస్తున్న వార్తలను నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శశిధర్ కొట్టిపారేశారు. పెద్దపల్లి కేంద్రంగా భూకంపం వస్తుందని, అది హైదరాబాద్‌తో పాటు అమరావతి వరకు ప్రభావం చూపిస్తుందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. ఇలాంటి వార్తలను ఎవరూ నమ్మవద్దని సూచిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రామగుండం దగ్గర భూకంప సంకేతాలు ఏమీలేవని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రాంతం ఎర్త్‌ప్లేట్ బౌండరీకి దూరంగా ఉండడంతో భూకంపాలు వచ్చే అవకాశాలు చాలా తక్కువ అని, ఏమైనా సమాచారం ఉంటే ప్రభుత్వం లేదా ఎన్‌జీఆర్ఐ లేదా జాతీయ సంస్థలు అప్రమత్తం చేస్తాయని డాక్టర్ శశిధర్ చెప్పారు.

క్రాంతి తెలంగాణ
epaper.krtvnews.com

# మోత్కూర్ అభివృద్ధి అంశాలపై భువనగిరి ఎంపీతో కాంగ్రెస్ నేతల చర్చ



మోత్కూర్ 12ఏప్రిల్(క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి గారి నేతృత్వంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ సమక్షంలో, శనివారం కాంగ్రెస్ నాయకులు 34 వాహనాల్లో సుమారు 200 మంది పెద్ద అంబర్‌పేట్‌లోని భువనగిరి MP కార్యాలయానికి వెళ్లి మోత్కూర్ మండల సమస్యలు మౌలిక సదుపాయాల కొరత, తాగునీటి సమస్యలు, రహదారి పరిస్థితులు, వైద్య సేవలపై విస్తృతంగా చర్చ జరిపారు.ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అంశాన్ని ప్రస్తావించిన నాయకులు, గతంలో పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు, సామాజికంగా వెనుకబడ్డ వారికి ఇళ్లు కేటాయించాలని MP గారికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితంగా సేవలందించిన కార్యకర్తలకు రాజీవ్ యువ వికాసం పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు

MP గారు స్పందిస్తూ, “కాంగ్రెస్ కార్యకర్తల నిబద్ధతను గుర్తించి, వారి హక్కులను రక్షించడానికి నేను కృషి చేస్తాను. మీరు లేవనెత్తిన ప్రతీ సమస్యపై సంబంధిత అధికారులతో మరియు పార్టీ పరిస్థితి గురించి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు కాసోజు శంకరమ్మ, అడ్వకేట్ పర్రెపాటి యుగేందర్, మాజీ సర్పంచులు అంతటి నర్సయ్య,తండా సత్తయ్య,చేతరాసి వీరస్వామి, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,టౌన్ కాంగ్రేస్ మహిళ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మాజీ MPTC కూర్మిళ్ల ప్రమీల,సోమనర్సమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు బండ విజయ్ రెడ్డి,పైళ్ల నర్సిరెడ్డి,మండల ఉపాధ్యక్షుడు పామునుగుళ్ల రవి,తీగల నర్సింహ రెడ్డి, బీసు శ్రీకాంత్ గౌడ్,ఆకుల వెంకటేశ్వర్లు,కారుపోతుల వెంకన్న గౌడ్,బుషిపాక నర్సింహ, మెంట నగేష్,కొనతం నరేందర్ రెడ్డి, పల్లెర్ల వెంకన్న,అవిశెట్టి కిరణ్,అంతటి వెంకటయ్య,బత్తిని శేఖర్,ఆకుల రవి,కస్తూరి వీరస్వామి, అంబటి సోమయ్య,కెమిడి సైదులు,చిరుమర్తి యాదయ్య, గడ్డం లక్ష్మయ్య, మెంట సురేష్,కెమిడి మల్లేష్, కందుకూరి మురళి,కొల్లు రమేష్, కూరేళ్ల నవీన్,కూరేళ్ల కిరణ్,బీసు రాహుల్,తీగల వినోద్,పంతుల మహేష్, జిట్టా అంజయ్య, గడ్డం రమేష్, నల్ల రామనర్సయ్య,గణపాక నవీన్,రచ్చ శివ, వల్లమ్ దాసు నవీన్,భూపాల్,తదితరులు పాల్గొన్నారు...

## కెపిహెచ్బి లో సునీత మెగా స్కూల్ ని ప్రారంభించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్


కూకట్ పల్లి ,12 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ప్రతి విద్యార్థినీ టీచర్ తన సొంత పిల్లల్లా భావించి విద్య నేర్పాలని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు.కెపిహెచ్బి కాలనీ ఫంక్షన్ హాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన సునీత మెగా స్కూలును రమేష్ కూకట్పల్లి ఏసిపి శ్రీనివాస్ రావు తో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల్లో మార్పులు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకొని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రతినిధులు సునీత, విజయలక్ష్మి, శివ చౌదరి, నలినీకాంత్, గోవిందు, అస్లాం ,ఫణి కుమార్, అశోక్, జ్యోతి, సంధ్య ,రజిత తదితరులు పాల్గొన్నారు.

## వన దుర్గమ్మను దర్శించుకున్న ఆర్డిఓ



మెదక్,12 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాతను శనివారం మెదక్ ఆర్ డి ఓ రమాదేవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. తదుపరి అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది సత్కరించారు.

## పాల డైరీల పై తాళ్లూరి ఎస్ఐ ఆకస్మిక తనిఖీలు



తాళ్లూరు,12 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మండలంలో పాల ఉత్పత్తి అధికంగా ఉండటంతో కల్తీ పాలు ఉత్పత్తి చేస్తున్నారన్న అని వస్తున్న వదంతుల దృష్ట్యా తాళ్లూరు మండలంలో ఉన్న అన్ని పాల కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి పాల శాంపిల్స్ను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాళ్లూరు ఎస్సై మల్లికార్జున రావు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సాధన ఛాంపియన్ జయప్రదం చేయాలి

**సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్**

**ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ మన భారత దేశంలోనే**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జే రుద్రకుమార్**




శంషాబాద్,12 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): సిఐటియు ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కేంద్రంలో సామాజిక న్యాయ సాధన ఛాంపియన్ జయప్రదం చేయాలని సిఐటియుగా నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ అధ్యక్షత వహిస్తూ ఈనెల 6 నుండి ఏప్రిల్ 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయసాధన క్యాంపియన్ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న మండలాల నాయకులు శంషాబాద్ కు ఈ కార్యక్రమానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జే రుద్రకుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ మన భారత దేశంలోనే ఉన్నదని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం కులం మతం ప్రాంతం లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా గారికి అడ్డంగా ముళ్లకంచెల ఉన్నాయి దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం పాలకవర్గాలు కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారు దాంతో కార్మిక వర్గ ఐక్యతను విఛ్ఛిన్నం చేసి దోపిడి వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయి సమాజంలో అన్ని రకాల దోపిడీ అణచివేత వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి పెట్టుబడిదారు సమాజానికి ప్రత్యమ్యంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలని లక్ష్యంతో పి ఐ టి యు ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నదని అన్నారు సామాజిక అణిచివేత వివక్ష దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామిక వర్గ ఐక్యత కోసం సిఐటియు కృషి చేస్తున్నది అని అన్నారు సమాజంలో సగభాగముగా ఉన్న మహిళలపై హింస రెట్టింపు స్థాయిలో పెరిగింది అనేక కేసుల్లో బాధితులపై హత్యలు అత్యాచార ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది అని అన్నారు మనదేశంలో రోజుకు 86 పైగా అత్యాచారాలు అత్యాచార కేసులు వెలుగులోకి వస్తున్నాయి ప్రతి గంటకు 49 అమానుష ఘటనలు జరుగుతున్నాయి ఈ విధంగా భారతదేశంలో కార్మికులకు గాని మహిళలకు గాని భారతదేశంలో ఉన్న పేదలకు గాని ఎటువంటి రక్షణ లేకుండా మతం పేరుతో ఆగడాలు జరుగుతున్నది రోజు చూస్తూనే ఉన్నాము అందుకని రాజ్యాంగం ప్రకారము జ్యోతిరావు పూలే అంబేద్కర్ ల స్ఫూర్తిని అందరము అర్థం చేసుకొని భారతదేశంలో మతకుల లింగ ప్రాంత భేదాలకు వ్యతిరేకంగా పనిచేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే వై ప్రణయ్, శంషాబాద్ మండలం మున్సిపల్ కార్మికులు సూపర్వైజర్లు మున్సిపాలిటీ మండల కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి భాస్కర్, గండిపేట్ మండల కార్యదర్శి ప్రవీణ్, రాజేంద్రనగర్ మండల నాయకులు ఆటో యూనియన్ నాయకులు ఏపూరి పవన్ కుమార్, జయేందర్, నర్సింగ్ రావు, గోపాల్, సంపత్, యాదమ్మ, ఇందిర, సుజాత,రావేలా రాములు, నరసింహ, మహిళా నాయకురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలనే బిడ్డకు పట్టు- రొమ్ము క్యాన్సర్ ను అరికట్టు - సిడిపిఓ లక్ష్మీబార్గవి



వెంకటాపురం,12 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): చిల్లకల్లు ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీబార్గవి ఆదేశాల మేరకు పోషణ పక్వాడ ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఉషారాణి మాట్లాడుతూ వెయ్యి రోజుల జాగ్రత్త గర్భిణీ ,బాలింత మరియు రెండు సంవత్సరముల లోపు పిల్లలు కి ఎదుగుదల పౌష్టికాహారం గురించి తెలియజేస్తూ నేటి యువతరం వారు పోషన్ ట్రాకర్ ద్వారా, లబ్ధిదారులు గా నమోదు కావాలంటే వారే స్వయంగా ఓటిపి సహాయంతో నమోదు చేసుకొనుట, సి మ్యాన్ బరువు తక్కువ గల పిల్లలకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య పరీక్షలు ,పోషకాహారం గురించి మరియు ఊబకాయానికి గురి అవుతున్న పిల్లలు కి ఎలాంటి శారీరక వ్యాయామం అవసరము ఏ విధమైన ఆహారం వారు తీసుకోవాలి. జంక్ ఫుడ్ వద్దు, పోషకాహారం ముద్దు, సాయంకాలపు బయట ఆటలు చిన్నారులకు తేనెల ఊటలు తల్లిపాలనే బిడ్డకు పట్టు– రొమ్ము క్యాన్సర్ ను అరికట్టు. బంగారు బిడ్డలు తయారు చేద్దాం, తల్లి బిడ్డల ఆరోగ్యం ఉంటే తల్లిదండ్రులు ఆనందం తో ఉంటారు. ఈ అంశాలపై తల్లులకి అవగాహన కలిగించడమైనది. ఈ కార్యక్రమంలో వెంగనాయకుల పాలెం, వెంకటాపురం గ్రామాలలో గ్రామ సర్పంచ్ భూమన సత్యనారాయణ, కూచి నరసయ్య ముఖ్యఅతిథి గా, ఎమ్మెస్కే నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీ, లక్ష్మీ సుజాత, జానకి, విజయలక్ష్మి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులకు సహకరించద్దు

**చదువుతూనే గిరిజనుల అభివృద్ధి**

**ఎస్పి చిత్తరంజన్ దాస్**



తీర్యని ,12 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మానవ అభ్యున్నతికి విద్య మూలం, ఆదివాసులకు అండగా చిత్తరంజన్ ఐపిఎస్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన మంగి,కొలాంగుడా గ్రామాలలో పర్యటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎఎస్పి యువత , ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ శనివారం తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన మంగి,కొలాంగుడా గ్రామాలను సందర్శించారు. గిరిజన ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లపుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత మరియు ప్రజలు మావోయిస్ట్ ల ప్రలోభాలకు లోనూ కావద్దని, వారికి సహకరించవద్దని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, సహకరిస్తామని తెలియజేశారు. ఈ పర్యటనలో భాగంగా చిన్నపిల్లలకి బిస్కెట్స్ ఇవ్వడం జరిగింది చిన్నపిల్లలను కొలామిలో తాపేర్ అంటూ ప్రేమగా పలకరిస్తూ వారికి తెలుగు అక్షరాలు నేర్పడం పలకలను పంపిణీ చేయడం జరిగింది. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని, పేర్కొన్నారు. యువత మావోయిస్ట్ లకు ఆకర్షితులు కావద్దని, ఉన్నత చదువులు చదవాలని పేర్కొన్నారు. యువత ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు , చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్య తోనే అభివృద్ధి సాధ్యం అని, పిల్లలు , యువత ను వారి తల్లితండ్రులు ఉన్నత చదువులు చదివించాలి అని తెలిపారు. విద్య, వైద్యం గురించి సహకారం కోసం పోలీసులను ఎల్లప్పుడు ఆశ్రయించవచ్చని, తమకు పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.గ్రామం లో నిషేధిత గంజాయి సాగు ను పండించవద్దని అన్నారు. అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞాన్ విజయభేరి


## ఇంటర్ లో రాష్ట్రస్థాయి ర్యాంకుల పంట

మండపేట,12 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాయవరం విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి, మరోసారి విజ్ఞాన్ కి సాటి లేదు అని నిరూపించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో MPC విభాగంలో కొవ్వూరి సాగర్ రెడ్డి 988 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానం, నల్లమిల్లి మాధవి దేవి 982 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో కడియాల ధనలక్ష్మి 966, సత్యాల మ్యాగీ 966, దేవిశెట్టి హేమ వర్షిని 960 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో కర్రి త్రివేణి 947, ద్వారంపూడి శశి చందన 905 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో %పీుజ% విభాగంలో మేడపాటి లక్ష్మి గణ పూజిత 463 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానం , ఇప్పిలి వెంకటేష్ 462, కడకుదురు నాగ శరణ్య 462, సముద్రపు వీరలక్ష్మి 461 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో జోష్ణ సూర్య దేవి 424, కడియాల దివ్యశ్రీ 416, బత్తిన పరిమళ 401 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో కోనాల లక్ష్మి సంజన 462, పంపన జ్ఞానశ్రీ 462, కొవ్వూరి వైష్ణవి 452 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 31 మంది విద్యార్థులు 900 మార్కులు పైబడి సాధించారు మరియు మొదటి సంవత్సరం విభాగంలో 52మంది విద్యార్థులు 400 మార్కులు పైబడి సాధించారు. కళాశాల విద్యార్థుల్లో సుమారు 90 శాతం మంది విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించారు. ఇటువంటి అద్భుత విజయాలు సాధించినటువంటి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ మల్లిడి అమ్మి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయాలు సాధించిన విద్యార్థులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి అద్భుతమైన విజయాలు సాధించినటువంటి విజ్ఞాన్ కళాశాల యాజమాన్యాన్ని శాసనసభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మల్లిడి శేషవేణి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సబ్బెళ్ల అచ్చిరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లిడి సతీష్ రెడ్డి, టిఎస్సార్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ అధినేత తేతల సుబ్బి రెడ్డి, రాయవరం ప్రముఖ తెలుగుదేశం నాయకులు ఉండవల్లి రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# తిరుమల శ్రీవారికి వైజాగ్ భక్తుడి భారీ విరాళం..

### కళ్లు చెదిరే మొత్తం.. ఎంతో తెలుసా?



: తిరుమల శ్రీవారి ఆలయానికి మరో భారీ విరాళం అందింది. వైజాగ్‌కు చెందిన భక్తుడు టీటీడీకి కోటి రూపాయలు విరాళంగా అందించారు. వైజాగ్‌కు చెందిన మైత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ శ్రీనివాసరావు.. శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళంగా అందించారు. శనివారం తిరుమల టీటీడీ ఛైర్మన్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడును కలిసి విరాళానికి సంబంధించిన డీడీని శ్రీనివాసరావు అందించారు. ఈ సందర్భంగా దాతను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అభినందించారు.

## తిరుమలలో వైభవంగా తుంబురు తీర్థ ముక్కోటి

మరోవైపు తిరుమలలో తుంబురు తీర్థ ముక్కోటి ఘనంగా జరిగింది. శేషాచల అడవుల్లోని తుంబురు తీర్థ ముక్కోటిలో 14,500 మందికి పైగా భక్తులు పాల్గొన్నట్లు టీటీడీ తెలిపింది. ఏప్రిల్ 11న సుమారు 3,500 మంది, ఏప్రిల్ 12న 11వేల మంది భక్తులు తుంబురు తీర్థంలో పుణ్యస్నానం ఆచరించినట్లు టీటీడీ తెలిపింది. తుంబురు తీర్థ ముక్కోటి కోసం టీటీడీ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. తుంబురు తీర్థానికి వెళ్లే భక్తుల కోసం ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 5 గంటల నుంచి అన్న ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు.

## తిరుమలలో రంభ.. ఎలా మారిపోయిందో చూశారా?

భక్తులు భోజనం చేసేందుకు అవసరమైన షెడ్లు ఏర్పాటు చేశారు. అలాగే తుంబురు తీర్థానికి చేరుకునేందుకు నిచ్చెనలు, తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ఆస్తమా, స్థూలకాయం, గుండె సంబంధిత వ్యాధులు వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారిని అనుమతించలేదు. తుంబురు తీర్థానికి అటవీ మార్గంలో వెళ్ళే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భక్తులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు సేవలందించేందుకు అంబులెన్స్‌లు, పారామెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ముగిసిన శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆలయం వెనుక వైపున ఉన్న వసంతోత్సవ మండపంలో మూడు రోజులు వసంతోత్సవాలు నిర్వహించారు. వసంతోత్సవాల సందర్భంగా పలు ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది. అలాగే ప్రతినెలా పౌర్ణమి రోజున తిరుమలలో నిర్వహించే గరుడుసేవను వార్షిక వసంతోత్సవాల కారణంగా టీటీడీ రద్దు చేసింది.

# పుంగనూరులో మరో దాడి..

### నెల తిరగకుండానే.. రామకృష్ణ బంధువులపైనే..



చిత్తూరు జిల్లా పుంగనూరులో మరో దాడి జరిగింది. పుంగనూరు మండలం కృష్ణాపురంలో టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్య ఘటన మరువకముందే మరో ఘటన చోటుచేసుకుంది. దారుణ హత్యకు గురైన రామకృష్ణ బంధువులపై ఈసారి కత్తితో దాడి జరిగింది. రామకృష్ణ బంధువులైన హరినాథ్ అనే వ్యక్తిపైనా, అతని కుటుంబసభ్యులపైనా కత్తితో దాడి చేశారు. ఈ ఘటనలో హరినాథ్ తలకు గాయాలు కాగా.. హరినాథ్ భార్య కన్యాకుమారి, వెంకటేశ్ అనే మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని పుంగనూరు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు దాడి చేసింది వేణుగోపాల్ అనే వ్యక్తిగా తెలిసింది. పొలం విషయంలో గత కొన్నిరోజులుగా వీరికి గొడవలు నడుస్తున్నట్లు సమాచారం.

మరోవైపు పుంగనూరు మండలం కృష్ణాపురంలో టీడీపీ నేత రామకృష్ణ ఇటీవల హత్యకు గురైన సంగతి తెలిసిందే. రాజకీయ ఆధిపత్యం కోసం ఈ హత్య జరిగినట్లు పోలీసులు తెలిపారు. వైసీపీ కార్యకర్త వెంకటరమణ.. రామకృష్ణను హత్య చేసినట్లు చిత్తూరు ఎస్పీ మణికంఠ గత నెలలో తెలిపారు. రామకృష్ణ ఆర్థికంగా స్థిరపడ్డారని.. గ్రామస్థులకు అండగా ఉంటూ, వైసీపీ విధానాలను ప్రశ్నించేవారని పోలీసులు తెలిపారు. కృష్ణాపురానికి వెంకటరమణ, మహేష్, రెడ్డెప్పరెడ్డి, త్రిలోక్‌నాయుడు, రజనిలతో రామకృష్ణకు గొడవలు ఉన్నాయని వివరించారు. వీరి మధ్య కక్షలు ముదరటంతో.. మార్చి 15న రామకృష్ణ కొడుకును హత్య చేసేందుకు వెంకటరమణ ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ క్రమంలోననే అటుగా వచ్చిన రామకృష్ణపై కత్తి దూసి హత్య చేసినట్లు ఎస్పీ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.

అయితే రామకృష్ణ హత్య ఘటన మరువకముందే ఇప్పుడు మరోసారి కత్తులతో దాడి జరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. రామకృష్ణ బంధువులైన హరినాథ్ కుటుంబంపై దాడితో ఒక్కసారిగా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ప్రస్తుతం వీరికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. అయితే ఈ ఘటన కూడా రాజకీయ ఆధిపత్యం కోసమే జరిగిందా లేదా పొలం వివాదాలు కారణమా అనేది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# వైఎస్ జగన్ సరికొత్త వ్యూహం..

### వైసీపీ రీఛార్జ్ అవుతుందా..?

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. పార్టీలో కొత్త ఊపు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఓ వైపు ప్రజా వ్యతిరేక విధానాల మీద పోరాటం చేస్తూనే.. ఓటమితో డీలాపడిన శ్రేణులు, నేతల్లో నూతనోత్తేజం తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీలో ఓ రకమైన నిస్తేజం ఏర్పడింది. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం కావటంతో.. వైసీపీ నేతలు, కార్యకర్తలంతా డీలాపడ్డారు. ఊహించని రీతిలో ఘోర పరాజయం ఎదురుకావటంతో కొన్ని రోజులు పాటు వైసీపీలో స్తబ్దత ఏర్పడింది. అయితే ఆ తర్వాత వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ విధానాలను ఎండగట్టడం మొదలెట్టారు. ఇటీవలి కాలంలో వైసీపీ సోషల్ మీడియా మరింత యాక్టివ్ అయ్యింది.

అయితే కార్యకర్తలు యాక్టివ్ అయినప్పటికీ వివిధ కారణాలతో కొడాలి నాని, తమ్మినేని సీతారాం వంటి సీనియర్ నేతలంతా యాక్టివ్ పాలిటిక్స్‌లో లేరనే చెప్పాలి. బొత్స, అంబటి రాంబాబు, రోజా, పేర్ని నాని వంటి నేతలు తప్ప చాలా మంది ముఖ్య నేతలు పొలిటికల్‌గా సైలెంట్‌గా ఉన్న పరిస్థితి. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేశారు. 33 మంది ముఖ్య నేతలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ ( వైసీపీ రాజకీయ సలహా సంఘం) ఏర్పాటుచేశారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైంది. అలాగే పలు స్థానాలకు అధ్యక్షులను నియమించారు. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా పినిపే విశ్వరూప్‌ను నియమించారు. అలాగే మలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా పినిపే శ్రీకాంత్ నియమితులయ్యారు.

కోనసీమ జిల్లా పార్టీ అధ్యక్షులుగా చిర్ల జగ్గిరెడ్డి. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షేక్ ఆసిఫ్, క్రమశిక్షణా కమిటీ సభ్యులుగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని వైఎస్ జగన్ నియమించారు. 33 మందితో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేసిన వైఎస్ జగన్.. పీఏసీ శాశ్వత ఆహ్వానితులుగా పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లను నియమించారు. అలాగే పొలిటికల్ అడ్వైజర్ కమిటీ కన్వీనర్‌గా సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు.

వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమీటీలో సభ్యులుగా తమ్మినేని సీతారాం, కొడాలి నాని , ఆర్కే రోజా, పిల్లి సుభాష్ చంద్రబోస్, పినిపే విశ్వరూప్, బూడి ముత్యాలనాయుడు, తోట త్రిమూర్తులు, ముద్రగడ పద్మనాభం, వెలంపల్లి శ్రీనివాస్, జోగి రమేష్, విడదల రజిని, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, నందిగం సురేష్, ఆదిమూలపు సురేష్, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాలగుండ్ల శంకర నారాయణ, సాకే శైలజానాథ్ సహా 33 మందిని నియమించారు.



# పొలంలో ఉన్నది ఎర్ర చందనం చెట్టని రైతుకు తెలియదు..

### ఇప్పుడు 5 కోట్ల విలువ

అదృష్టం.. చెప్పడానికి నాలుగు అక్షరాల పదమైనా, కూలివాణ్ని కుబేరుణ్ని చేయగలదు. కుబేరుణ్ని కూడా నడి వీధిలో నిల్చోపెట్టగలదు. అంత శక్తి దాని సొంతం. అయితే అదృష్టాన్నే నమ్ముకుంటే.. జీవితం ముందుకు సాగదు. అదృష్టానికి పట్టుదల, ఓర్పు, కృషి కూడా అవసరం.. అలా పట్టుదల, ఓర్పుతో అదృష్ట లక్ష్మిని సొంతం చేసుకున్న ఓ రైతు కథే ఇది.. అందులో మన ఆంధ్రప్రదేశ్ వ్యక్తి సాయం ఉండటం మరో విశేషం.

అనగనగా.. మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లా పుసద్ తాలూకాలోని ఖర్షి గ్రామం. ఆ గ్రామంలో కేశవ్ షిండే అనే రైతు తన ఐదుగురు కొడుకులతో కలిసి నివశిస్తున్నారు. కేశవ్ షిండేకు ఆ గ్రామంలో 2.29 హెక్టార్ల భూమి ఉంది. ఆ భూమిలో పలు రకాల పంటలు పండిస్తూ.. వాటి ఆధారంగా జీవిస్తున్నారు. ఆ పొలంలో బావి, మామిడి సహా పది రకాల చెట్లు కూడా ఉన్నాయి. వీటి సంరక్షణ చూసుకుంటూ కేశవ్ షిండే కుటుంబం జీవిస్తోంది. అయితే అనుకోకుండా ఓ ఘటన జరిగింది.

## అనూహ్య ఘటన.. మారిన జాతకం

వార్ధా - యవత్మాల్ - పుసద్ - నాందేడ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ రైల్వే లైన్ కేశవ్ షిండే ఊరి మీదుగా వెళ్తోంది. అది కూడా ఆయన పొలం మీదుగా వార్ధా- నాందేడ్ రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. రైల్వే లైన్ ఏర్పాటు కోసం రైల్వే అధికారులు భూ సేకరణ మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే కేశవ్ షిండే పొలాన్ని కూడా రైల్వే అధికారులు సేకరించారు. అయితే ఇక్కడే ఒక అనూహ్య ఘటన జరిగింది. కేశవ్ షిండే దశ మారిపోయింది.

## అచ్చం 'పుష్ప' స్టైల్‌లో దర్జాగా ఎర్రచందనం స్మగ్లింగ్..

కేశవ్ షిండే పొలంలో రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. దీంతో ఆయన పొలంలో ఎక్కువ భాగాన్ని రైల్వే సేకరించింది. అయితే కేశవ్ షిండే పొలంలో ఎర్రచందనం చెట్టు ఉన్న సంగతి అనుకోని విధంగా బయటపడింది. కేశవ్ షిండే పొలంలో మామిడి తోటలు, ఇతర పంటలు ఉండేవి. కానీ ఎర్రచందనం చెట్టు ఉందనే సంగతి ఊహించని విధంగా బయటపడింది. నిజానికి ఆ చెట్టు వారి పొలంలో ఏళ్ల తరబడిగా ఉన్నా.. వారికి ఆ విషయం తెలియలేదు.

## ఏపీ ఉద్యోగి ఎంట్రీ.. మారిన సీన్

అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మూలంగా అది ఎర్రచందనం చెట్టు అని తెలిసింది. కేశవ్ షిండే రాత మారిపోయింది. రైల్వే లైన్ కోసం భూసేకరణ జరుగుతున్నప్పుడు.. కొంతమంది రైల్వే ఉద్యోగులు సర్వే కోసం కేశవ్ షిండే ఊరికి వచ్చారు. వారిలో ఏపీకి చెందిన రైల్వే ఉద్యోగి కూడా ఉన్నారు. ఆయనే ఈ విషయాన్ని గుర్తించి కేశవ్ షిండే కుటుంబానికి చెప్పారు. దీంతో షిండే ఫ్యామిలీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఆశ్చర్యంతో కూడిన ఆనందంలో ఆ ఫ్యామిలీ మునిగిపోయింది.

## దశ తిరిగింది.. రైల్వే నుంచి కోటి డిపాజిట్

ఈ కేసులో కేవలం ఏడాదిలోనే కేశవ్ షిండే కుటుంబం విజయం సాధించింది. ఎర్రచందనం చెట్టు పరిహారం కోసం కోటి రూపాయలు డిపాజిట్ చేయాలని రైల్వే శాఖను బాంబే హైకోర్టు ఆదేశించింది. కోటి రూపాయలను నాగ్‌పూర్ బెంచ్‌లో డిపాజిట్ చేయాలని.. ఇందులో నుంచి రూ.50 లక్షలు కేశవ్ షిండే విత్ డ్రా చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఏప్రిల్ 9న బాంబే హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేయగా.. రైల్వే శాఖ కోటి రూపాయలు డిపాజిట్ చేసింది.

# ఏపీ ప్రజలకు అలర్ట్..

### -ఏప్రిల్ 15 నుంచి కొత్త కార్యక్రమం..



ఏపీ ప్రజలకు ముఖ్య గమనిక. ఏప్రిల్ 15 నుంచి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కొత్త కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. మన మిత్ర పేరుతో వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఏపీ సర్కారు నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఇంటింటికీ వెళ్లి వివరించనున్నారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈ మేరకు ఆదేశించగా.. ఎల్లుండి నుంచి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి మన మిత్ర కార్యక్రమంపై ప్రజలలో అవగాహన కల్పించనున్నారు. దీనికి ఇంటింటికీ మనమిత్ర అనే పేరు పెట్టారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తారు. ప్రతి వ్యక్తి ఫోన్‌లోనూ మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ అయిన 95523 00009ను సేవ్ చేస్తారు. ఇక ఇంటింటికీ మన మిత్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్‌లు పర్యవేక్షించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే మన మిత్రపై అవగాహన కోసం ప్రత్యేక కరపత్రం, వీడియోలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 254 పౌర సేవలు అందిస్తున్నారు. అయితే ఈ జూన్ నాటికి ఈ పౌర సేవలను 500లకు పెంచాలని ప్రభుత్వం ఆలోచన. ఆ తర్వాత క్రమంగా వేయికి పెంచాలని ఆలోచిస్తున్నారు.

మరోవైపు దేశంలోనే తొలిసారిగా ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించారు. 2025 జనవరి 30న ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రారంభించారు. అలాగే ఈ సేవలను చదువు రాని వారు కూడా ఉపయోగించుకునేలా ఏఐ ఆధారిత చాట్‌బాట్ ఏర్పాటు చేశారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు తమ ఫోన్ ద్వారానే వాట్సాప్‌ను ఉపయోగించి పౌరసేవలు పొందవచ్చు. పరీక్షల హాల్ టికెట్లు, ఫలితాలు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లుల చెల్లింపుల వంటి సేవలు పొందవచ్చు. ఆలయాల దర్శనం, ఏపీఎస్ఆర్టీసీ బస్ టికెట్లు వంటి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి.

# రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర.. నయా ట్రెండ్ మొదలైందిగా..! ఇంతకీ అదేంటో తెలుసా?



అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బాంబే బులియన్ అసోసియేషన్ సభ్యుడు, ఆభరణాల వ్యాపారి సంజయ్ కొఠారి మాట్లాడుతూ బంగారం ధర రికార్డు స్థాయిలో ఉందన్నారు.

దాంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు.

బాంబే బులియన్ అసోసియేషన్ జాతీయ ప్రతినిధి కుమార్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీవల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టుబడుల్లో ఒకటైన గోల్డ్ ఈటీఎఫ్ ద్వారా పెట్టుబడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# వాట్సాప్ డౌన్.. సోషల్ మీడియాలో వెల్లువెత్తిన మీమ్స్..!




ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ డౌన్ అయ్యింది. దాంతోయూజర్లు మెసేజ్‌లను పంపడం, రిసీవ్ చేసుకోవడంలో సమస్యలు ఎదుర్కొన్నారు. ఫేస్‌బుక్, ఎక్స్, ఇతర సోషల్ నెట్‌వర్కింగ్ సైట్స్‌లో వాట్సాప్ సేవలు చేయకపోవడంతో యూజర్లు పోస్టుల ద్వారా వెల్లడించారు. మధ్యాహ్నం నుంచే మెటా సోషల్ మీడియా యాప్‌లో సమస్యలు రావడం మొదలయ్యాయి. సందేశాలను పంపడంలో, స్టేటస్‌ని అప్‌లోడ్ చేయడంలో సమస్యలు ఎదురైనట్లు పలువురు తెలిపారు. ఈ క్రమంలో ఎక్స్‌లో మీమ్స్ వెల్లువెత్తాయి.

అయితే, సమస్యపై వాట్సాప్ ఇప్పటి వరకు స్పందించలేదు. మార్క్ జుకర్ బర్గ్ సమస్యను పరిష్కరిస్తున్నారని.. తాము వాట్సాప్ గ్రూప్‌లో మెసేజ్‌లను పంపలేకపోతున్నట్లుగా ఓ యూజర్ స్పందించారు. మరో యూజర్ 'వాట్సాప్ డౌన్ అయిందా? నేను స్టేటస్‌ను అప్‌లోడ్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను కానీ అది జరగడం లేదు' అంటూ ట్వీట్ చేశారు. భారతదేశం, అమెరికా, మెక్సికోతో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో వాట్సాప్‌లో సమస్యలు ఎదురయ్యాయి. ఈ క్రమంలో యూజర్లు సోషల్ మీడియా వేదికగా స్క్రీన్‌షాట్స్‌ని చేశారు.

# చైనాలో భీకర గాలులు..

## 600 పైగా విమాన సర్వీసులు రద్దు



భీకర గాలులు చైనాను వణికిస్తున్నాయి. ఇసుక తుపాను బీభత్సం సృష్టిస్తోంది. భారీ గాలులతో రాజధాని బీజింగ్‌లో చెట్లు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. దాదాపు 693 విమాన సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసింది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

దీంతో బీజింగ్, డాక్సింగ్‌లో మధ్యాహ్నం వరకు వందలాది విమాన, రైల్వే సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చింది. అధికారులు పార్కులు తాత్కాలికంగా మూసేశారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో.. 75 ఏళ్లలో ఎన్నడూ లేని శక్తివంతమైన గాలులు వీచినట్లు కథనాలు పేర్కొన్నాయి.

ముఖ్యంగా దేశ ఉత్తర, తీర ప్రాంతాల్లో ప్రమాదకర వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నట్లు నిపుణులు హెచ్చరించారు. ఈ గాలుల ప్రభావంతో ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, ఇతర ముఖ్య కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే దేశ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వెళ్లకూడదని.. జాగ్రత్తగా ఉండాలని కోరింది.

# ట్రంప్ కీలక నిర్ణయం.. స్మార్ట్‌ఫోన్స్, ల్యాప్‌టాప్‌లకు సుంకాల నుంచి మినహాయింపు..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పలు ఎలక్ట్రానిక్స్ వస్తువులను సుంకం నుంచి మినహాయించనున్నట్లు ట్రంప్ పరిపాలన ప్రకటించింది. స్మార్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్, చిప్స్‌కు మినహాయింపు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం సాధారణ వినియోగదారులకు సైతం ఉపశమనం కలిగించే అవకాశం ఉన్నది. ట్రంప్ పరిపాలన సుంకాలను యథావిధిగా అమలు చేస్తే ఆయా వస్తువల ధరలను పెరిగే అవకాశం ఉండేది. ప్రస్తుతం అవే ధరలు కొనసాగే అవకాశం ఉన్నది. యుఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. అనేక వస్తువలకు సుంకాల నుంచి మినహాయింపు ఇచ్చింది.



ఇందులో ప్రధానంగా స్మార్ట్‌ఫోన్స్, ల్యాప్‌టాప్స్, సెమీ కండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ మిషన్స్, ఫ్లాట్ ప్యానెల్ మానిటర్స్‌తో పాటు పలు వస్తువులకు మినహాయింపు ఇచ్చింది. ఈ నిర్ణయంతో ఆపిల్, శామ్‌సంగ్ వంటి బడా టెక్ కంపెనీలకు ఎంతో ఊరట కలుగనున్నది. ఎందుకు కంటే ఆయా కంపెనీల ఉత్పత్తులు చాలా వరకు అమెరికాలో తయారయ్యే అవకాశం లేదు. ఇతర దేశాల నుంచి మాత్రమే ఆయా కంపెనీలు దిగుమతి చేసుకుంటాయి. ఆయా ఉత్పత్తులకు అమెరికాలో ఎక్కువ డిమాండ్ ఉంటుంది. కానీ, అవి ఎక్కువ చైనా, కొరియా, వియత్నాం తదితర దేశాల్లో ఉత్పత్తి అవుతుంటాయి. వాటిపై భారీ పన్నులు విధించినట్లయితే, కంపెనీలు నష్టపోయే అవకాశం ఉండడంతో పాటు వినియోగదారులపై సైతం అదనపు భారం పడే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ట్రంప్ సర్కారు వాటిని సుంకాల నుంచి మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించింది.

# పూరన్, మర్క్‌రమ్ విధ్వంసం.. గుజరాత్‌పై 6 వికెట్లతో గెలుపొందిన లక్నో

ఐపీఎల్ 18వ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జోరు కొనసాగిస్తోంది. వరుస విజయాలతో టేబుల్ టాపర్‌గా ఉన్న గుజరాత్ టైటన్స్ కు బిగ్ షాకిచ్చింది. ఓపెనర్ల మెరుపులతో భారీ స్కోర్ దిశగా సాగిన గుజరాత్‌ను 180 కే కట్టడి చేసిన లక్నో.. ఆ తర్వాత ఛేదనలోనూ దుమ్మురేపింది. నికోలస్ పూరన్(61), ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్(58) హాఫ్ సెంచరీలతో చెలరేగగా 6 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది.




ఆఖర్లో గుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేసినా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ ఆయుష్ బదొని(28 నాటౌట్), డేవిడ్ మిల్లర్(7)లు ఒత్తిడికి లోనవ్వలేదు. 20వ ఓవర్లో బౌండరీ బాదిన బదొని.. ఆ తర్వాత సిక్సర్‌తో జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. దాంతో, ఐదో విక్టరీకిపై కన్నేసిన గుజరాత్‌కు భంగపాటు తప్పలేదు.

సొంతగడ్డపై లక్నో సూపర్ జెయింట్స్ పంజా విసిరింది. టేబుల్ టాపర్ అయిన గుజరాత్ టైటన్స్‌ను ఓడించి టాప్ -4లోకి దూసుకెళ్లింది. బంతితోనే కాదు ఫీల్డింగ్‌లోనూ అద్భుతంగా రాణించిన లక్నో మొదట ప్రత్యర్థిని 180కే కట్టడి చేసింది. ఛేదనలో ఓపెనర్లు ఎడెన్ మర్క్‌రమ్(58), కెప్టెన్ రిషభ్ పంత్()లు ధాటిగా ఆడారు. పవర్ ప్లేలో గుజరాత్ పేస్ గన్స్ సిరాజ్, ప్రసిధ్‌లను ఉతికేస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. దాంతో, 6 ఓవర్లలో 62 కొట్టిన లక్నో పటిష్ట స్థితిలో నిలిచింది. అయితే.. సుందర్ బౌలింగ్‌లో పంత్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన నికోలస్ పూరన్(61: 34 బంతుల్లో 1 ఫోర్, 7 సిక్సర్లు) మరోసారి ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మరోవైపు మర్క్‌రమ్ సైతం దూకుడు పెంచి 26 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు.ఈ ఇద్దరి మెరుపులతో లక్నో స్కోర్ 10 ఓవర్లకు 114కు చేరింది.

విజయానికి చేరువైన లక్నోను ప్రసిధ్ దెబ్బకొట్టాడు. మర్క్‌రమ్ ఔటయ్యాక హాఫ్ సెంచరీ బాదిన పూరన్ సైతం రషీద్ ఖాన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వాత డేవిడ్ మిల్లర్(7), ఇంప్యాక్ట్ ప్లేయర్ ఆయుష్ బదొని(28 నాటౌట్)లు జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నారు. అయితే.. లక్నో విజయానికి 18 బంతుల్లో 18 పరుగులు అవసరం అయ్యాయి. రషీద్ ఖాన్ వేసిన 18వ ఓవర్లో బదొని ఫైన్ లెగ్‌లో ఫోర్ బాదాడు. కానీ, ఆ తర్వాత సుందర్ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడబోయిన మిల్లర్ బౌల్డ్ అయ్యాడు. ఆఖరి ఓవర్లో 6 రన్స్ కావాలి. అబ్దుల్ సమద్(2) సింగిల్ తీయగా.. బదొని బౌండరీ కొట్టాడు.

గిల్, సాయి మెరుపులతో

మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటన్స్ 180 రన్స్ కొట్టింది. ఈ సీజన్‌లో భీకర ఫామ్‌లో ఉన్న గుజరాత్ టైటన్స్ నిర్దేశించిన ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(60), సాయి సుదర్శన్(56)లు మరోసారి చితక్కొట్టారు. ఎక్నాస్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లకు చుక్కలు చూపించారు. అర్ధ శతకాలతో చెలరేగిన ఈ ద్వయం తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారీ స్కోర్‌కు బాటలు వేసింది. అయితే.. స్ట్రాటజిక్ టైమౌట్ తర్వాత పుంజుకున్న లక్నో బౌలర్లు గుజరాత్ మిడిలార్డర్‌ను క్రీజులో నిలవనీయలేదు. ఆఖర్లో షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(22) ఒక్కడే మెరుపులు మెరిపించగా గిల్ బృందం నిర్ణీత ఓవర్లలో 180 రన్స్ చేయగలిగింది.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు.. మంత్రి దామోదర్ రాజనర్సింహ కీలక సూచనలు



వేసవికాలం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కల్పించాల్సిన వసతులపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతాధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై పలు సూచనలు చేశారు. రోగులు, వారితో వచ్చే సహాయకులకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

పనిచేయని ఏసీలు, కూలర్లకు దాతల సహకారంతో మరమ్మతులు చేయించి, అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున.. ఫైర్ స్టేషన్‌లతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. వడదెబ్బ విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు.

# మటన్‌ను ఎంత మోతాదులో తింటే మంచిది..? ఈ లిమిట్ దాటితే కష్టమే..!



హెల్త్ న్యూస్ ,ఏప్రిల్ 12 (క్రాంతిన్యూస్ ): సాధారణంగా చాలా మంది నాన్ వెజ్ ప్రియులకు మటన్ అంటే ఎంతో ఇష్టంగా ఉంటుంది. చికెన్ కన్నా మటన్ ను తినాలంటేనే చాలా మంది ఆసక్తిని చూపిస్తుంటారు. ఈ క్రమంలోనే తరచూ కాకపోయినా అప్పుడప్పుడు మటన్ తెచ్చుకుని తింటుంటారు. స్థోమత కలిగిన వారు నిరంతరం మటన్‌ను తింటూనే ఉంటారు. అయితే మటన్‌ను తినడం వల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలిగే మాట వాస్తవమే అయినప్పటికీ, ఏ ఆహారాన్ని కూడా అతిగా తినకూడదు అన్న చందంగా.. మటన్‌ను కూడా మరీ అతిగా తినకూడదు. తింటే లేని పోని అనారోగ్య సమస్యలు వస్తాయి. మటన్‌ను అసలు ఎవరైనా వారానికి ఎంతో మోతాదులో తినాలి..? ఎంత మేర మటన్‌ను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు..? అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

వారానికి ఎంతంటే..?

మటన్‌లో కొవ్వులు అధికంగా ఉంటాయి. కాబట్టి దీన్ని మోతాదులోనే తినాలి. ఆరోగ్యవంతమైన వ్యక్తులు వారానికి సుమారుగా 300 గ్రాముల వరకు మటన్‌ను తినవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అదే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు అయితే వారానికి 500 గ్రాముల మేర మటన్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. ఇక గుండె జబ్బులు, డయాబెటిస్, కొలెస్ట్రాల్ వంటివి ఉన్నవారు వారంలో 100 గ్రాములకు మించి మటన్ ను తినకూడదని వారు అంటున్నారు. మటన్‌ను బాగా ఉడికించి తినాలని వారు సూచిస్తున్నారు. దీంతో సులభంగా జీర్ణం అవుతుంది. అందులో ఉండే పోషకాలను మన శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే వ్యాధులు రాకుండా ఉంటాయి. మటన్‌ను ఉడికించకుండా తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కొందరికి అజీర్తి ఏర్పడి విరేచనాలు సంభవించే ప్రమాదం ఉంటుంది. కనుక మటన్‌ను ఉడికించే విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

విటమిన్ బి12 కోసం..

ఇక మటన్‌ను తినడం వల్ల మన శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా మటన్ లో విటమిన్ బి12 అధికంగా ఉంటుంది. అయితే విటమిన్ బి12ను పొందాలని చూసేవారు మటన్ లివర్, బోటి, తలకాయ వంటివి తినాలి. మటన్ కన్నా వీటిల్లోనే విటమిన్ బి12 అధికంగా ఉంటుంది. విటమిన్ బి12 మన శరరీంలో ఎర్ర రక్త కణాల తయారీకి ఉపయోగపడుతుంది. అలాగే నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మెడ, భుజాల నొప్పి ఉన్నవారు తరచూ మటన్‌ను తింటే మేలు జరుగుతుంది. మటన్‌లో ఐరన్ కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. శరీరంలో హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు.

పురుషుల ఆరోగ్యానికి..

మటన్‌లో ఉండే జింక్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శిరోజాలు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. జుట్టు చివర్లు లేదా గోర్లు చిట్లిపోతున్న వారు మటన్‌ను తింటుంటే మేలు జరుగుతుంది. అలాగే చర్మం కూడా సురక్షితంగా ఉంటుంది. మటన్‌లో ఉండే జింక్ పురుషుల్లో లైంగిక సామర్థ్యాన్ని పెంచుతుంది. మటన్‌ను తింటే మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు పనితీరు మెరుగు పడి చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కణాలు రక్షించబడతాయి. మటన్‌ను తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి కండరాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. శారీరక శ్రమ చేసేవారు లేదా వ్యాయామం చేసేవారు మటన్‌ను తింటే కండరాల దృఢత్వం పెరుగుతుంది. కండరాలు నిర్మాణం అవుతాయి. ఇలా మటన్‌ను వారం వారం మోతాదులో తింటుంటే లాభాలను పొందవచ్చు.

# ఇవి తింటే చెడు కొవ్వు కరిగిపోతుంది

హెల్త్ న్యూస్ ,ఏప్రిల్ 12 (క్రాంతిన్యూస్ ): చెడు కొలెస్ట్రాల్, బెల్లీ ఫ్యాట్‌లు అందరినీ వేధించే సమస్యలవుతున్నాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణమయ్యే ఆహారపదార్థాల గురించి తెలుసుకుంటే బరువు పెరగకుండా కొలెస్ట్రాల్‌కి దూరంగా ఉండవచ్చు.



యాపిల్, గ్రేప్స్, స్ట్రాబెర్రీ, సిట్రస్ వంటి పండ్లు తీసుకుంటే శరీరంలో చెడు కొవ్వు స్థాయిలు తగ్గుతాయి.ఓట్స్ తింటుంటే అందులోని ఫైబర్ శరీర కొవ్వును తగ్గించడంలో చాలా శక్తివంతంగా పని చేస్తుంది. అవకాడో తీసుకోవడం వలన శరీరంలో మంచి కొవ్వు పదార్థాలను పెంచి, చెడు కొవ్వు పదార్థాలను తగ్గిస్తాయి.బార్లీ నీటిని తాగుతుంటే కొవ్వు తగ్గడమే కాకుండా గుండె సంబంధిత వ్యాధుల నుంచి కాపాడతాయి.గింజ ధాన్యాల వల్ల శరీరంలో చెడు కొవ్వుల స్థాయిని తగ్గించుకోవచ్చు.బీన్స్‌లో ఫైబర్ ఎక్కువ, రకరకాల రూపాల్లో లభించే బీన్స్ తీసుకోవడం వల్ల శరీర బరువు తగ్గించుకోవచ్చు.

# ఛాతీలో మంటను తేలిగ్గా తీసుకుంటున్నారా?

హెల్త్ న్యూస్ ,ఏప్రిల్ 12 (క్రాంతిన్యూస్ ):గుండెల్లో మంట లేదా ఛాతీలో మంట అనేది చాలామందికి అనుభవమయ్యే ఒక సాధారణ సమస్య. దీనిని తేలికగా తీసుకోకూడదు. ఇది కేవలం ఆహారం సరిగా జీర్ణం కాకపోవడం వల్ల వచ్చే సాధారణ సమస్య మాత్రమే కాదు, కొన్నిసార్లు ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా కావచ్చు. ఛాతీలో మంట అనేది ఛాతీ భాగంలో, ముఖ్యంగా గుండె వెనుక భాగంలో మంటగా అనిపించే ఒక అనుభూతి. ఇది సాధారణంగా కడుపులో యాసిడ్ అన్నవాహికలోకి తిరిగి వచ్చినప్పుడు వస్తుంది. అన్నవాహిక అనేది ఆహారాన్ని నోటి నుండి కడుపుకు తీసుకువెళ్ళే గొట్టం. కడుపులో యాసిడ్ అన్నవాహికలోకి ప్రవేశించినప్పుడు, అది అన్నవాహిక యొక్క సున్నితమైన పొరను చికాకుపెడుతుంది, దీనివల్ల మంట, నొప్పి లేదా అసౌకర్యం కలుగుతుంది.

ఛాతీలో మంటకు కారణాలు ఏమిటి?

ఛాతీలో మంటకు అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో యాసిడ్ రిఫ్లక్స్ ఒకటి. ఇది ఛాతీలో మంటకు ప్రధాన కారణం. కడుపులోని యాసిడ్ అన్నవాహికలోకి తిరిగి వచ్చినప్పుడు యాసిడ్ రిఫ్లక్స్ సంభవిస్తుంది. ఇది కడుపు , అన్నవాహిక మధ్య ఉండే కండరం సరిగా మూసుకోవడంలో విఫలమైనప్పుడు జరుగుతుంది. గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి ఇది దీర్ఘకాలిక యాసిడ్ రిఫ్లక్స్. GERD ఉన్నవారిలో తరచుగా మరియు తీవ్రమైన ఛాతీలో మంట అనుభూతి కలుగుతుంది.

హైటల్ హెర్నియా : ఇది కడుపు యొక్క కొంత భాగం డయాఫ్రాగమ్ (ఛాతీ - ఉదరంను వేరుచేసే కండరం) ద్వారా ఛాతీలోకి చొచ్చుకు వచ్చినప్పుడు హైటల్ హెర్నియా ఏర్పడుతుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్‌కు కారణమవుతుంది. అంతే కాకుండా అధిక బరువు ఉండటం కడుపుపై ఒత్తిడిని పెంచుతుంది, ఇది యాసిడ్ రిఫ్లక్స్‌కు దారితీస్తుంది. మహిళలకు గర్భధారణ సమయంలో హార్మోన్ల మార్పులు, కడుపుపై పెరిగిన ఒత్తిడి యాసిడ్ రిఫ్లక్స్‌కు కారణమవుతాయి.

ధూమపానం: ధూమపానం అన్నవాహిక కండరాన్ని బలహీనపరుస్తుంది . యాసిడ్ రిఫ్లక్స్‌కు దోహదం చేస్తుంది. కొన్ని ఆహారాలు , పానీయాలు, ముఖ్యంగా కొవ్వు పదార్థాలు, కారంగా ఉండేవి, చాక్లెట్, కెఫిన్ , ఆల్కహాల్ యాసిడ్ రిఫ్లక్స్‌ను ప్రేరేపిస్తాయి. అంతే కాకుండా కొన్ని మందులు, నొప్పి నివారణలు, కొన్ని యాంటీబయాటిక్స్, రక్తపోటు మందులు వంటివి ఛాతీలో మంటను కలిగిస్తాయి. మానసిక ఒత్తిడి,ఆందోళన కూడా ఛాతీలో మంటను పెంచుతాయి.

ఛాతీలో మంట యొక్క లక్షణాలు:

ఛాతీలో మంట యొక్క ప్రధాన లక్షణం ఛాతీలో మంటగా అనిపించడం. ఇది సాధారణంగా భోజనం చేసిన తర్వాత లేదా పడుకున్నప్పుడు మరింత తీవ్రమవుతుంది. అంతేకాకుండా పుల్లని లేదా చేదు రుచి నోటిలోకి రావడం. గుండెల్లో వికారం, కడుపు ఉబ్బరం, గొంతు నొప్పి లేదా బొంగురుపోవడం, పొడి దగ్గు, మింగడంలో ఇబ్బంది.

ఛాతీలో మంటను తగ్గించే మార్గాలు:

ఛాతీలో మంటను తగ్గించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. కొన్ని జీవనశైలి మార్పులు, కొన్ని వైద్య చికిత్సలు సహాయపడతాయి. చిన్న మొత్తాలలో, తరచుగా తినండి. ఒకేసారి ఎక్కువ తినడం మానుకోండి. కొవ్వు పదార్థాలు, కారంగా ఉండేవి, చాక్లెట్, కెఫిన్, ఆల్కహాల్, పుల్లని



పండ్లను తగ్గించండి. భోజనం చేసిన వెంటనే పడుకోవడం మానుకోండి. భోజనం చేసిన కనీసం 2-3 గంటల తర్వాత పడుకోండి. నిద్రించేటప్పుడు తల భాగం కొంచెం ఎత్తులో ఉండేలా దిండు పెట్టుకోండి.

అంతే కాకుండా అధిక బరువు లేదా ఊబకాయం ఉంటే, బరువు తగ్గడం ఛాతీలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. ధూమపానం ఛాతీలో మంటను తీవ్రతరం చేస్తుంది. ధూమపానం మానుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఆల్కహాల్ కూడా ఛాతీలో మంటను పెంచుతుంది. ఆల్కహాల్ సేవనాన్ని తగ్గించడం లేదా పూర్తిగా మానేయడం మంచిది. యోగా, ధ్యానం, వ్యాయామం లేదా మీకు నచ్చిన ఇతర పద్ధతుల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోండి.

వైద్య చికిత్సలు:

యాంటాసిడ్లు (Antacids): ఇవి కడుపులోని యాసిడ్‌ను తటస్థీకరిస్తాయి . తక్షణ ఉపశమనాన్ని అందిస్తాయి. కానీ ఇవి తాత్కాలిక ఉపశమనం మాత్రమే. H2 బ్లాకర్స్ (H2 Blockers) కడుపులో యాసిడ్ ఉత్పత్తిని తగ్గిస్తాయి. ఇవి యాంటాసిడ్ల కంటే ఎక్కువసేపు ఉపశమనాన్ని అందిస్తాయి. ప్రోటాన్ పంప్ ఇన్హిబిటర్స్ ఇవి కడుపులో యాసిడ్ ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తాయి. ఇవి తీవ్రమైన ఛాతీలో మంట , GERD చికిత్సలో ప్రభావవంతంగా ఉంటాయి. వీటిని వైద్యుల సలహా మేరకు మాత్రమే ఉపయోగించాలి.

వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి?

ఛాతీలో మంట సాధారణంగా ప్రమాదకరమైనది కాదు, కానీ కొన్నిసార్లు ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. తీవ్రమైన ఛాతీ నొప్పి, ఛాతీ నొప్పి ఛాతీ నుండి చేయి, దవడ లేదా వీపుకు వ్యాపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చెమటలు పట్టడం, వికారం లేదా వాంతులు, బరువు తగ్గడం, మలం నల్లగా రావడం లేదా రక్తంతో కూడిన వాంతులు. ఈ లక్షణాలు గుండెపోటు లేదా ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. ఈ లక్షణాలను కలిగి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

ఛాతీలో మంట అనేది చాలామందికి సాధారణంగా అనుభవమయ్యే సమస్య. జీవనశైలి మార్పులు , సరైన చికిత్సతో దీనిని తగ్గించుకోవచ్చు. ఒకవేళ లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా ఇతర ప్రమాదకర లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి!

# పిచ్‌లపై రచ్చ..

## హోం అడ్వాంటేజీ లేకుండా చేస్తున్న క్యూరేటర్లు!

స్పోర్ట్స్ న్యూస్ ,ఏప్రిల్ 12 (క్రాంతిన్యూస్ ):అంతర్జాతీయ స్థాయిలో గానీ ఐపీఎల్‌లో గానీ ఆయా జట్లు ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు సొంత వేదికలను తమకు అనుకూలంగా రూపొందించుకోవడం సర్వ





సాధారణం. పిచ్‌లపై చర్చ (రచ్చ) ఈనాటిది కాదు. కానీ హోంగ్రౌండ్‌లో సొంత అభిమానుల మధ్య మ్యాచ్ ఆడుతూ ఓడటం ఏ జట్టుకైనా ఇబ్బందికర పరిస్థితే. కారణాలేవైనా తమ ఓటములకు జట్లన్నీ మూకుమ్మడిగా క్యూరేటర్ల మీదే భారం వేస్తున్నాయి. ఐపీఎల్-18లో ఇప్పుడిదే హాట్ టాపిక్!

హైస్కోరింగ్ థ్రిల్లర్‌లు, ఆఖరి ఓవర్ ఫలితాల మధ్య ఆహ్లాదంగా సాగుతున్న ఐపీఎల్-18కు పిచ్‌ల వివాదం మరక అంటుకున్నది. పలుమార్లు ఆయా జట్ల సారథులు, మెంటార్‌లు తమ ఓటములకు పిచ్ క్యూరేటర్లను బాధ్యులను చేస్తున్నారు. క్యూరేటర్లు తమకు హోం అడ్వాంటేజీ లేకుండా చేస్తున్నారని వాపోతున్నారు. సొంత మైదానంలో పిచ్ కూడా ప్రత్యర్థులకు అనుకూలంగా మారితే ఇక తాము అద్దెలు కట్టి లాభమేంటని ఫ్రాంచైజీలు క్యూరేటర్లపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి

**వేళ్లన్నీ క్యూరేటర్ వైపే..**

ఈడెన్ గార్డెన్స్‌లో బెంగళూరు చేతిలో ఘోర పరాభవం తర్వాత కోల్‌కతా సారథి రహానే స్పందిస్తూ.. 'పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుందని ఆశించాం. కానీ అలా జరుగలేదు. మా జట్టులో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నప్పటికీ మేం అనుకున్న విధంగా పిచ్ స్పందించలేదు' అని వ్యాఖ్యానించి ఈ వివాదానికి తెరలేపాడు. రహానే.. లక్నోతో ఓటమి అనంతరం 'పిచ్ గురించి ఇప్పటికే చాలా చర్చ నడుస్తున్నది. ఇప్పుడు నేనేమైనా చెబితే అది పెద్ద కాంట్రవర్సీ అవుతుంది' అని వ్యాఖ్యానించడం గమనార్హం. కేకేఆర్ సారథితో పాటు లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్ జహీర్ ఖాన్ కూడా పంజాబ్‌తో పరాభవం తర్వాత మాట్లాడుతూ.. 'ఐపీఎల్‌లో హోంగేమ్ అంటే ఆతిథ్య జట్టుకు కాస్త అడ్వాంటేజ్ ఉంటుంది. కానీ మా క్యూరేటర్ మాత్రం దీనిని అలా భావించినట్టు లేదు. ఈ పిచ్‌ను చూస్తుంటే పంజాబ్ క్యూరేటర్ తయారు చేసినట్టుంది' అని వాపోయాడు. తాజాగా ఢిల్లీతో మ్యాచ్ ఓడాక బెంగళూరు మెంటార్ దినేశ్ కార్తీక్ సైతం ఇదే విధంగా వ్యాఖ్యానించాడు. 'చిన్నస్వామిలో మేం (ఆర్‌సీబీ) ఆడిన రెండు మ్యాచ్‌లలో మాకు బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లు కావాలని కోరాం. కానీ ఇక్కడ బ్యాటింగ్ చేయడమే కష్టంగా మారింది' అని చెప్పడంతో ఈ వివాదం మరింత ముదిరింది. కోచ్‌లు, మెంటార్లే కాదు.. సైమన్ డౌల్ (న్యూజిలాండ్), హర్షా భోగ్లే వంటి క్రికెట్ విశ్లేషకులు సైతం క్యూరేటర్లను నిందిస్తున్నారు. ఐపీఎల్‌లో ఫ్రాంచైజీలు మైదానాలకు అద్దె కట్టి తీసుకుంటున్నప్పుడు క్యూరేటర్లు హోంటీమ్‌కు అనుకూలంగా పిచ్‌లు తయారు చేయకుంటే అక్కడ్నుంచి వేరే మైదానానికి మారిపోతే మంచిదని డౌల్ వ్యాఖ్యానించాడు.

**మీ వైఫల్యానికి మేం బాధ్యులమా?**

పిచ్‌ల వివాదంపై క్యూరేటర్లు సైతం ఘాటుగానే స్పందిస్తున్నారు. ఈడెన్ గార్డెన్ పిచ్ క్యూరేటర్ సుజన్ ముఖర్జీ అయితే ఓ అడుగు ముందుకేసి 'మీ వైఫల్యానికి మేం బాధ్యులమా?' అంటూ గట్టిగానే కౌంటర్ ఇచ్చాడు. తొలి మ్యాచ్‌లో రహానే విమర్శలపై ముఖర్జీ మాట్లాడుతూ.. 'బీసీసీఐ మార్గదర్శకాల మేరకే పిచ్‌ను తయారుచేశాం. ఐపీఎల్ నిబంధనల ప్రకారం పిచ్‌ను ఇలా తయారు చేయాలని చెప్పే అధికారం ఫ్రాంచైజీలకు లేదు. నేనెప్పుడూ బంతికి బ్యాట్‌కు అనుకూలించే సమతూకమైన పిచ్‌ను తయారు చేస్తా. ఇక్కడ చాలాకాలంగా అలాంటి వికెట్‌నే రూపొందిస్తున్నాం. బెంగళూరుతో మ్యాచ్‌లో పిచ్ స్పిన్నర్లకు అనుకూలించింది. ఆర్‌సీబీ స్పిన్నర్లు వికెట్లు తీసినప్పుడు కోల్‌కతా స్పిన్నర్లు ఎందుకు తీయలేకపోయారు?' అని అన్నాడు.

**ఆడలేక మద్దెల ఓడు..**

ఐపీఎల్‌లో హోం అడ్వాంటేజ్ సర్వ సాధారణమే అయినప్పటికీ చాలా సీజన్లుగా ఆయా వేదికల్లో మ్యాచ్‌లు ఆడుతున్న జట్లకు అన్ని వేదికలపై కచ్చితమైన అవగాహన ఉంటుంది. పిచ్ ఎలా స్పందిస్తుంది? అక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయి? టాస్ వంటి ఇతరత్రా ఎన్నో అంశాలు మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశిస్తాయి. 2010 సీజన్ నుంచి చెన్నైలోని చెపాక్ స్టేడియంలో మ్యాచ్ గెలవని బెంగళూరు, ఢిల్లీ ఈ సీజన్‌లో ఎలా గెలిచాయి? వాంఖడేలోనూ బెంగళూరు చాలాకాలం తర్వాత బోణీ కొట్టింది. తాము సరిగ్గా రాణించక పిచ్‌ను నిందించడం చూస్తే ఆయా జట్ల పరిస్థితి ఆడలేక మద్దెల ఓడు అన్నట్టుగా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# టెస్టు మ్యాచ్‌కు ప్రాక్టీస్ చేస్తున్నారా?.. ఇప్పటికైనా పృథ్వీ షాను తీసుకోండి!





స్పోర్ట్స్ న్యూస్ ,ఏప్రిల్ 12 (క్రాంతిన్యూస్ ): చెన్నై సూపర్ కింగ్స్ ఆట తీరుపై టీమిండియా మాజీ కెప్టెన్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ తో మ్యాచ్‌లో కనీస పోరాట పటిమ కనిపించలేదని.. సీఎస్‌కే చరిత్రలోనే ఇది అత్యంత చెత్త ప్రదర్శన అని ఘాటుగా విమర్శించాడు. ఇప్పటికైనా మూస పద్ధతి, ముతక ఆట తీరుకు చరమగీతం పాడాలని సూచించాడు.

**వరుసగా ఐదు ఓటములు**

కాగా ఐపీఎల్-2025 లో సీఎస్‌కే పరాజయ పరంపర కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో తమ తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై గెలుపొందిన చెన్నై జట్టుకు.. ఆ తర్వాత విజయమే కరువైంది. వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఓటమి పాలైన సీఎస్‌కే.. శుక్రవారం కేకేఆర్ చేతిలోనూ పరాజయాన్ని చవిచూసింది.

సొంత మైదానం చెపాక్‌లో ఈ సీజన్‌లో వరుసగా మూడో ఓటమిని నమోదు చేసింది. ఒక ఐపీఎల్ సీజన్‌లో చెన్నై ఇలా వరుసగా ఐదు మ్యాచ్‌లు ఓడిపోవడం.. తమకు కంచుకోటైన చెపాక్‌లో హ్యాట్రిక్ పరాజయాలు చవిచూడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో భారత జట్టు మాజీ సారథి, మాజీ చీఫ్ సెలక్టర్ సీఎస్‌కే తీరును ఎండగట్టాడు.

**పృథ్వీ షాను తీసుకోండి**

"సీఎస్‌కే చరిత్రలోనే ఇదొక చెత్త ఓటమి. పవర్ ప్లేలో అయితే.. ఏదో టెస్టు మ్యాచ్‌కు ప్రాక్టీస్ చేస్తున్నట్లు ఆడారు. ప్రతి ఒక్కరు అదే తీరు. సమయం మించిపోతోంది. వేలంలో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన పృథ్వీ షా వంటి ఆటగాళ్లను ఎందుకు తీసుకోకూడదు?!

ఇలాంటి సమయంలో అలాంటి వాళ్లే అవసరం. ఈ విషయం గురించి మీరు ఎందుకు ఆలోచించరు?.. లేదా ఇలాంటి గందరగోళం, పేలవమైన ఆట తీరు కూడా వ్యూహంలో భాగమే అంటారా?" అంటూ చిక్కా ఓ వైపు సూచనలు ఇస్తూనే.. మరోవైపు.. సీఎస్‌కే నాయకత్వ బృందానికి చురకలు అంటించాడు.

**మహేంద్ర సింగ్ ధోని మరోసారి**

కాగా ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లకు సారథ్యం వహించిన సీఎస్‌కే రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా జట్టుకు దూరమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేకేఆర్‌తో మ్యాచ్ సందర్భంగా మహేంద్ర సింగ్ ధోని మరోసారి కెప్టెన్సీ చేపట్టాడు. టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లలో అతడే సీఎస్‌కేను ముందుండి నడిపించనున్నాడు.


మరోవైపు.. ఒకప్పుడు స్టార్‌గా వెలుగొందిన ముంబై బ్యాటర్ పృథ్వీ షా.. క్రమశిక్షణా రాహిత్యం, వరుస వైఫల్యాల కారణంగా ప్రస్తుతం కఠిన దశను ఎదుర్కొంటున్నాడు. జాతీయ జట్టుకు ఎప్పుడో దూరమైన పృథ్వీ.. ఐపీఎల్-2025 మెగా వేలంలోనూ అమ్ముడుపోకుండా మిగిలిపోయాడు.

**రూ. 75 లక్షల కనీస ధర**

ఒకప్పుడు కోట్లు పలికిన ఈ ఆటగాడు రూ. 75 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చినా పది ఫ్రాంఛైజీలలో ఒక్కటీ పృథ్వీ షాను పట్టించుకోలేదు. అయితే, తనదైన రోజున అద్భుతంగా ఆడే ఈ ఓపెనింగ్ బ్యాటర్‌ను జట్టులోకి తీసుకుంటే బాగుంటుందని.. క్రిష్ణమాచారి సీఎస్‌కేకు సూచించడం గమనార్హం.

కాగా పృథ్వీ షా ఐపీఎల్‌లో ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 79 మ్యాచ్‌లు ఆడి 1892 పరుగులు చేశాడు. చివరగా 2024లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు.

# ధ్రువ్,క్రాస్టో ద్వయం నిష్క్రమణ



స్పోర్ట్స్ న్యూస్ ,ఏప్రిల్ 12 (క్రాంతిన్యూస్ ): బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత టైటిల్ ఆశలు మోస్తున్న మిక్స్‌డ్ డబుల్స్ ద్వయం ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్ పోరులో కపిల-క్రాస్టో జోడీ 20-22, 13-21తో ఐదో సీడ్ టాంగ్ చున్ మన్ - సె యింగ్ సుయెట్ (హాంకాంగ్) చేతిలో పరాజయం పాలైంది. తొలి గేమ్‌లో పోరాడి ఓడిన భారత జంట.. రెండో గేమ్‌లో చేతులెత్తేసి మ్యాచ్‌ను చేజార్చుకుంది.

మన క్రాంతి KR TV
ఆదివారం 13 ఏప్రిల్ 2025

# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## 'సారంగపాణి జాతకం'

## మరోవారం వెనక్కి.. కొత్త విడుదల తేదీ ఇదే..




ప్రియదర్శి కథానాయకుడిగా దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కిస్తున్న చిత్రం 'సారంగపాణి జాతకం' . రూప కొడువాయూర్ హీరోయిన్. తాజాగా ఈ సినిమా మరోసారి వాయిదా పడింది. ఏప్రిల్ 18న విడుదల కావాల్సిన ఈ సినిమా ఏప్రిల్ 25న రానున్నట్లు తెలుపుతూ టీమ్ పోస్టర్ విడుదల చేసింది. 'అన్ని వయసుల వారిని అలరించే అచ్చమైన తెలుగు సినిమా' అని తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. గతేడాది డిసెంబర్ 24న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని ఈ ఏడాది ఏప్రిల్ 18కు వాయిదా వేశారు. తాజాగా మరో వారం వెనక్కి వెళ్తున్నట్లు తెలిపారు.

మనిషి భవిష్యత్తు అతడి చేతి రేఖల్లో ఉంటుందా? లేక అతడి చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు సమాధానంగా రూపొందుతున్న చిత్రమిది. తన నమ్మకాలు, తను ఇష్టపడిన అమ్మాయి ప్రేమ మధ్య కొట్టుమిట్టాడిన ఓ యువకుడి కథతో తెరకెక్కుతోంది.

## నా స్థానంలో ఆమెను తీసుకోవడం నాకేం నచ్చలేదు



నటుడు ఆయుష్మాన్ ఖురానా , నటి నుష్రత్ బరుచా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డ్రీమ్ గర్ల్' . ఈ సినిమాతోనే నుష్రత్ కథానాయికగా గుర్తింపు తెచ్చుకున్నారు. దీనికి సీక్వెల్‌గా రూపొందిన 'డ్రీమ్ గర్ల్ 2' లో హీరోయిన్‌గా తనకి బదులు నటి అనన్య పాండేను ఎంచుకోవడంపై తాజాగా నుష్రత్ స్పందించారు. తన స్థానంలో మరో నటిని ఎంపికి చేయడంపై ఆమె అసహనం వ్యక్తంచేశారు. టీమ్ నిర్ణయాన్ని తప్పుపడుతూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "టీమ్ నిర్ణయం నన్నెంతో బాధించింది. తొలి భాగంలో నటించిన నటీనటులందరూ సీక్వెల్‌లోనూ యాక్ట్ చేశారు. కేవలం హీరోయిన్ పాత్రలోనే నాకు బదులు వేరే నటిని తీసుకున్నారు. ఈ విషయాన్ని ఏమాత్రం జీర్ణించుకోలేకపోయా. అలా అని టీమ్‌తో నేనేమీ యుద్ధం చేయలేదు. ఎందుకంటే, ఆ రోల్ నేనే చేస్తానని పోరాటం చేసినంత మాత్రాన పరిస్థితులు ఏమీ మారవు కదా. ఒకవేళ నన్ను ఎందుకు తీసుకోవడం లేదని అడిగితే.. తమకు నేను అవసరం లేదని వాళ్లు సమాధానం చెబుతారు. వాళ్లు ఏం చెబుతారో కూడా నాకు తెలిసినప్పుడు ప్రశ్నించి ఏం లాభం. అందుకే ఈ విషయంపై నేను ఎవరితోనూ మాట్లాడలేదు. ఏది ఏమైనా తమ సినిమాలో ఎవరిని పెట్టుకోవాలి? ఎవరిని తీసుకోకూడదు? అనేది పూర్తిగా మేకర్స్‌పై ఆధారపడి ఉంటుంది. వాళ్ల ఇష్టాన్ని మనం ప్రశ్నించడానికి లేదు కదా" అని నుష్రత్ బదులిచ్చారు.

ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే నటించిన 'డ్రీమ్ గర్ల్ 2' 2023లో విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం మంచి వసూళ్లు రాబట్టింది. సీక్వెల్‌లో అనన్యని ఎంపిక చేసుకోవడంపై గతంలో ఆయుష్మాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "స్క్రిప్ట్‌కు అనుగుణంగానే ఆమెను ఈ కథలోకి తీసుకున్నాం. పార్ట్ 1తో పోలిస్తే సీక్వెల్‌లో హీరోయిన్ రోల్ చాలా సరదాగా ఉంటుంది. ఆ పాత్రకు ఆమె అయితేనే న్యాయం చేయగలదని మేకర్స్ భావించారు" అని తెలిపారు.

## 'ఆర్ఆర్ఆర్'పై డాక్యుమెంటరీ..

### జపాన్ వెళ్లిన రాజమౌళి కుటుంబం




దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్ఆర్ఆర్ . అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్- బిహైండ్ అండ్ బియాండ్' అంటూ ఈ డాక్యుమెంటరీ రాగా.. ప్రముఖ ఓటీటీ వేదికగా నెట్‌ఫ్లిక్స్‌లో ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ డాక్యుమెంటరీ ఇప్పుడు జపాన్‌లో విడుదల కాబోతుంది. దీని ప్రచారంలో భాగంగా రాజమౌళి దంపతులతో పాటు కార్తికేయ జపాన్ వెళ్లారు.
ఈ చిత్రం మరియు డాక్యుమెంటరీ గురించిన విశేషాలను రాజమౌళి జపాన్ ప్రేక్షకులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'ఆర్ఆర్ఆర్' జపాన్ లో విడుదలైనప్పుడు మంచి ఆదరణ పొందింది. 34 రోజుల్లోనే అత్యధిక వసూళ్లు సాధించి 300 మిలియన్ జపాన్ యెన్ క్లబ్ లో చేరింది. ఈ క్లబ్ లో అత్యంత వేగంగా చేరిన మొదటి భారతీయ చిత్రంగా 'ఆర్ఆర్ఆర్' చరిత్ర సృష్టించింది. ఈ డాక్యుమెంటరీని కూడా జపాన్ ప్రేక్షకులు ఆదరిస్తారని రాజమౌళి ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'ఇడియట్' పాటను రీమిక్స్ చేస్తున్న రవితేజ..

## 'మాస్ జాతర' ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్

మాస్ మహరాజా రవితేజ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర' . 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్.




తు మేరా లవర్' అంటూ సాగే ఈ ప్రోమోలో రవితేజ నటించిన ఐకానిక్ మూవీ ఇడియట్ లోని 'చూపుల్తో గుచ్చి గుచ్చి పాటను రీక్రియేట్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీని పూర్తి పాట ఈ నెల 14న విడుదల కానుంది. టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.

## మరో ఓటీటీలో

## కిరణ్ అబ్బవరం 'క' సినిమా

కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన 'క' సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. గతేదాదిలో విడుదలైన ఈ చిత్రం తెలుగు ఇండస్ట్రీలో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టింది. కిరణ్ అబ్బవరం హీరోగా, నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్లుగా నటించిన పీరియాడికల్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ 'క'. సుజీత్-సందీప్ దర్శకత్వంలో చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించారు. బాక్సాఫీస్ వద్ద సుమారు రూ. 50 కోట్లకు పైగానే కలెక్షన్లు రాబట్టి కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా ఈ చిత్రం నిలిచింది.



ఇప్పటికే ఒక ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న 'క' చిత్రం సడెన్‌గా అమెజాన్ ప్రైమ్‌లో కూడా స్ట్రీమింగ్ అవుతుంది. డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీ నుంచి ఓటీటీలోకి వచ్చిన ఫస్ట్ తెలుగు సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది. సైకలాజికల్ సస్పెన్స్‌తో మెప్పించిన ఈ చిత్రానికి భారీగానే ఫ్యాన్స్ ఉన్నారు. చూడని వారు ఉంటే అమెజాన్ ప్రైమ్‌లో కూడా ఈ క చిత్రాన్ని చూడొచ్చు.

## 'గుడ్ బ్యాడ్ అగ్లీ'.. ఎంతో ఆనందంగా ఉంది:

## ప్రియా ప్రకాశ్ వారియర్

అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' . ఇందులో నిత్య పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించారు నటి ప్రియా ప్రకాశ్ వారియర్ . ఆమె పాత్రకు ముఖ్యంగా 'తొట్టు తొట్టు' పాటలో డ్యాన్స్‌కు విశేష స్పందన వస్తోంది. దీనిపై ప్రియా ప్రకాశ్ వారియర్ ఆనందం వ్యక్తంచేశారు. సినీప్రియుల నుంచి వస్తోన్న రియాక్షన్స్ చూస్తుంటే సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తాను ఎంతగానో అభిమానించే అజిత్ చిత్రంలో భాగం కావడాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు.



'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రీకరణ సమయంలో దిగిన పలు ఫొటోలను ఆమె సోషల్‌మీడియా వేదికగా షేర్ చేశారు. "ఎక్కడ ప్రారంభించాలో తెలియడం లేదు. నా ఆనందాన్ని మీతో పంచుకోవాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నా. అజిత్ సర్.. మీరంటే నాకెంత అభిమానమో చెప్పడానికి మాటలు సరిపోవడం లేదు. ఫస్ట్ డే నుంచి షూట్ చివరి రోజు వరకూ మీరెంతో సపోర్ట్ చేశారు. నేను కూడా టీమ్‌లో భాగమేననే భావన కలిగించేలా ధైర్యం చెప్పారు. సెట్‌లో ఎవరూ ఇబ్బందిపడకుండా ఉండేలా మీరు అందరితో కలివిడిగా ఉండేవారు. షిప్‌లో షూట్ చేసిన రోజులను నేను ఎప్పటికీ మర్చిపోలేను. మనమంతా కలిసి భోజనం చేయడం.. సరదాగా జోకులు వేసుకోవడం.. ఎంతో నచ్చింది. మీలాంటి మంచి వ్యక్తిని ఎప్పుడూ కలవలేదు. కుటుంబం, కార్లు, రేస్, ట్రావెలింగ్ గురించి మాట్లాడేటప్పుడు మీ కళ్లలో కనిపించే ఆ మెరుపు అందరినీ ఆకర్షిస్తుంది. వృత్తిపై మీకున్న నిబద్ధత, సహనం, నాలాంటి ఎంతోమంది కొత్తతరం నటీనటులకు స్ఫూర్తి. ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే లక్షణాన్ని మీ నుంచి నేర్చుకున్నా. 'తుట్టు తుట్టు' పాటలో మీతో కలిసి వర్క్ చేయడం నాకెంతో ప్రత్యేకంగా అనిపించింది" అని ఆమె రాసుకొచ్చారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com